ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



హౌసింగ్, ఐసీడీఎస్ పీడీల నియామకం

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వ శాఖలో పలువురు అధికారులకు పదోన్నతులు, బదీలు కల్పిస్తూ మంగళవారం జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌సీబీ) డిపార్టుమెంట్ జీవో జారీ చేసింది. ఈ మేరకు జీవో 4 ప్రకారం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ముత్యాల శ్రీనివాస్‌ను జిల్లా హౌసింగ్ పీడీగా, డిప్యూటీ కలెక్టర్‌గా వెయిటింగ్‌లో ఉన్న కె.భవానిని ఐసీడీఎస్ పీడీగాను నియమిస్తూ జీవో విడుదల చేశారు.



కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల నినాదాలు

హామీలు సరే.. జీవోలేవి..

మునిసిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన

కొవ్వూరు, ఫిబ్రవరి 6 : మునిసిపల్ పారిశుధ్య కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కొవ్వూరు గౌరవాధ్యక్షుడు ఎం.సుందరబాబు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి మునిసిపల్ కార్మికులు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఇటీవల మునిసిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 16 రోజుల సమ్మెలో భాగంగా జరిగిన చర్చల్లో ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలకు 25 రోజులు గడుస్తున్నా జీవోలు విడుదల చేయకుండా సీఎం జగన్మోహనరెడ్డి కాలయాపన చేస్తున్నారన్నారు. సమ్మె కాలానికి వేతనాలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు సెలవుల్లో పనిచేయాలని నిబంధన పెట్టి మోసగించారన్నారు. హామీలకు సంబంధించి వెంటనే జీవోలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో భూపతి రవీంద్ర, పూజారి వాసు, కళ్యాణి రాజేష్, మీసాల ప్రేమ్, కారింకి దుర్గాప్రసాద్, వడ్డాది శ్యాం, సాయి, అల్లం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




గోపాలపురంలో క్యూరింగ్ అయిన పొగాకును పరిశీలిస్తున్న పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

ఈ ఏడాది ధర బాగు

- అంతర్జాతీయంగా మన పొగాకుకు డిమాండ్
- అర్జెంటీనా, బ్రెజిల్‌లో ఉత్పత్తి తగ్గడమే కారణం
- పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

దేవరపల్లి/గోపాలపురం, ఫిబ్రవరి 6 : అంతర్జాతీయ మార్కెట్‌లో భారతదేశంలో పండించే ఎన్‌ఎల్‌ఎస్ పొగాకుకు డిమాండ్ ఉంటుందని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్ అన్నారు. దేవరపల్లి, గోపాలపురం పొగాకు బోర్డు పరిధిలో ఉన్న మండలంలోని చిన్నాయి గూడెం, గోపాలపురం, వాదాలకుంట, వెదుళ్ళకుంట, కోమటికుంట, సంగాయిగూడెం, కృష్ణంపాలెం గ్రామాల్లోని పొగాకు తోటలు, క్యూరింగ్ చేసిన పొగాకును మంగళవారం పరిశీలించి మాట్లాడారు.ఈ ఏడాది వాతావరణం అనుకూలించక పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారన్నారు. అయినప్పటికి రైతులు విస్తీర్ణం పెంచి పొగాకుతోటలను పెంచారన్నారు. గత ఏడాది ఎంఎల్‌ఎస్ ఏరియాలో 55 మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తి అయ్యిందని తెలిపారు. ఈ ఏడాది 60 నుంచి 62 మిలియన్ల కిలోలు ఉత్పత్తి అవుతుందని అంచనా వేశామన్నారు. పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండవచ్చన్నారు. అంతర్జాతీయంగా మనదేశంలో పండించే పొగాకుకు పోటీగా ఉన్న అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పొగాకు ఉత్పత్తులు గణనీయంగా తగ్గడమే కారణమన్నారు. కర్ణాటకలో 96 రోజుల్లో 72 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేశామని తెలిపారు. సరాసరి ధర కిలో రూ.250 పలికిందన్నారు. మరో 15 రోజుల్లో కర్ణాటకలో పొగాకువేలం ప్రక్రియ పూర్తవుతుందన్నారు. మన పొగాకు వేలం కేంద్రాల్లో మార్చి మొదటి వారంలో కొనుగోళ్లు ఆరంభమవుతాయన్నారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పొగాకు బోర్డు ఆర్‌ఎం ఆదిశేషయ్య, గోపాలపురం పొగాకు బోర్డు రైతు సంఘం అధ్యక్షుడు పిన్నమనేని మధుమోహన్, గోపాలపురం, దేవరపల్లి వేలం నిర్వహణాధికారులు జీఎల్‌కే ప్రసాద్, డీ.శ్యామ్, ఎస్‌జీవోలు హేమస్మిత, శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేను వెళుతున్నాను.. నా వెనుక వారే రావాలి.. వారే కావాలి.. ఇదీ ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల తీరు.. సీఎం జగన్ నాయకులను బదిలీ చేస్తే.. నాయకులు మాత్రం వారు మెచ్చిన, వారికి నచ్చిన అధికారులను తెచ్చుకుంటున్నారు.. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మన అనే అధికారి ఉండాలని పట్టుబడుతున్నారు.. ఆ మేరకు తమకు ఇష్టమైన అధికారులనే పట్టుబట్టి మరీ నియమించుకుంటున్నారు.. సీఎం జగన్ జిల్లాలో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. దాదాపు అన్ని చోట్లా ఇదే పరిస్థితి.. నాయకులు తలచుకుంటే పోస్టింగ్‌లకు కొదువేముంది.. అర్హత ఉన్నా లేకున్నా అలా ఆర్డర్ వేస్తున్నారు.. ఇలా పోస్టింగ్ ఇస్తున్నారు..



మనోడే..

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ఏ ఆదేశాలనైనా తమకు అనుకూలంగా మార్చుకోవడంలో వైసీపీ పాలకులు సిద్ధహస్తులు. ఎవరికీ అనుమానం రాకుండా కానిచ్చేయడంలో పనిమంతులు. ఎన్నికల సెగ మొదలైపోయింది. ఎన్నికల సంఘం ఆదేశాలతో బదిలీలు జరుగుతున్నాయి. అయితే ఎన్నికల సంఘం ఉద్దేశాన్ని నిర్వీర్యం చేస్తూ వైసీపీ నేతలు ముందుచూపుతో వక్రమార్గాన్ని అనుసరిస్తున్నట్లుగా బది'లీలల' తీరు ఉండడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని సందట్లో సడేమియా చందంగా తమకు అనుకూలంగా ఉండేవారిని కావాల్సిన స్థానాలకు తెచ్చుకుంటున్నారని, 'మనోడే' అనుకున్న వారికి స్థానచలనం కలగకుండా కొమ్ము కాస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.ఇప్పటి వరకూ పోలీస్, రెవెన్యూ శాఖల్లో జరిగిన తతంగం వాటికి బలాన్ని చేకూరుస్తోంది. అదే నిజమైతే ప్రజాస్వామ్యాన్ని ఎన్నికలు అపహాస్యం చేసే అవకాశం ఇచ్చి నట్లేనని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు.

నిష్పాక్ష నిర్వహణ ఆశించవచ్చా!

వైసీపీ నేతలు 'ఎలాగైనా' మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలనే ఆలోచనతో ఉన్న విషయం తెలిసిందే. కాచివడపోసిన తర్వాత కూడా ఓటర్ల లిస్టుల్లో అవకతవకలు బయట పడుతుండడం ఆ ఆలోచనలో భాగమే అనే వాదన వినవస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో ఇష్టానుసారం వ్యవహరించడంపై ఎన్నికల సంఘం కన్నెర చేయడం.. ఏకంగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని సస్పెన్షన్ చేయడం తెలిసిందే. కానీ ఓటర్ల లిస్టులో అవకతవకలు జరిగాయంటూ ఆధారాలతో సహా ప్రతిపక్షాలు నెత్తీనోరూ కొట్టుకుంటున్నా బాధ్యులపై మాత్రం ఇప్పటి వరకూ చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. దీనికి తోడు బదిలీల్లో కూడా అదే వంకర తెలివి ప్రదర్శించినట్లు కనిపిస్తోంది. దీంతో తమ ఓట్లు తాము కోరుకున్న వారికే వేయగలమో లేదో అనే సందేహంతో ఓటర్లు ఉన్నారు.

బదిలీల కథా చిత్రమ్

ఎన్నికల నిర్వహణలో ప్రధానంగా రెవెన్యూ, పోలీసులు శాఖలు ముఖ్య భూమిక పోషిస్తాయి. దీంతో తమ వారికి ఇబ్బంది రాకుండా ఆ రెండు శాఖల విషయంలో వైసీపీ నాయకులు 'జాగ్రత్త'లు తీసుకున్నారని తెలుస్తోంది. ఎన్నికల ఖాతా తెరవకుండానే ముందుగానే కొందరు కావాల్సిన వారిని సర్దుబాటు చేసుకున్నారు. మిగతా వారిని ఎన్నికల కోటాలో సర్దేశారు. రాజమహేంద్రవరంలోని ఓ జోన్‌కి వస్తున్న డీఎస్పీ ఇటీవల బదిలీపై ఈ ప్రాంతానికి వచ్చిన అమాత్యుడికి కావాల్సిన వారిగా ఆరోపణలున్నాయి. గతంలో సదరు డీఎస్పీ ఆ అమాత్యుడి ఇలాఖాలో పనిచేయడంతో పాటు ఆయన మాట దాటేవారు కాదట. వైసీపీ నేతలకు గట్టిగా కొమ్ముకాస్తూ ప్రతిపక్షాలపై విరుచుకుపడిన చరిత్రా ఆ డీఎస్పీ సొంతమని చెబుతున్నారు. అందువల్ల తమ వెనుక పెద్ద అధికారి ఉంటే ఓట్లు 'వేయించుకోడానికి' ఢోకా ఉండదనుకున్న సదరు

పోలీస్ శాఖలో రాజకీయ బదిలీలలు

- ఇష్టారాజ్యంగా సాగుతున్నాయ్..
- నా అనుకున్న వాళ్లకే పోస్టింగ్‌లు
- నాయకులను బదిలీ చేసిన జగన్
- అధికారులను బదిలీ చేస్తున్న నేతలు
- తమకు ఇష్టమైన వారికే ఉత్తర్వులు
- ఏరి కోరి తెచ్చుకుంటున్న వైనం
- ఎన్నికల వేల ఇదో విసిత్రం

నేత తాను పోటీలో ఉండబోయే నియోజకవర్గంలోకి వచ్చే పోలీస్ స్టేషన్లకు బాధ్యత వహించే డీఎస్పీని కోరి రప్పించేసుకున్నారనే విమర్శలున్నాయి. మరో డీఎస్పీ అనపర్తి వైసీపీ ఎమ్మెల్యేకు అనుకూలంగా ప్రవర్తిస్తారనే చర్చ నడుస్తోంది. ఇంకో డీఎస్పీకి టీడీపీ అంటే వెగటనే ప్రచారం ఉంది. డ్రైవరును క్రూరంగా చంపేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు జైలు నుంచి బెయిల్‌పై విడుదలైనప్పుడు పెద్ద ఊరేగింపునకు పోలీసులు అడ్డుచెప్పలేదు. ఈ ఘటనను ప్రజలతో పాటు మీడియా కూడా తప్పుబట్టింది.కానీ అక్రమ కేసులో అరెస్టయి బెయిల్‌పై టీడీపీ నేత ఆదిరెడ్డి వాసు విడుదలైనప్పుడు అనుమతులు లేవంటూ ర్యాలీని సదరు డీఎస్పీ శాయశక్తులా అడ్డుకొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశాలనే అడ్డుపెట్టుకొని అలాంటి వారిని కదపలేదు. ఎన్నికల బదిలీలకు ముందే స్థానిక వైసీపీ నేత జాగ్రత్త పడ్డారు. తనకు కావాల్సిన వారిని స్టేషన్లకు అధికారులుగా రప్పించుకొన్నారు. దీనికోసం ముగ్గురు సీఐలను ఒకేసారి సాగనంపేశారు. అతడి మనిషిగా పేరుబడిన సీఐని నెలలోనే మళ్లీ నగరానికి రప్పించుకున్నారు. కొవ్వూరు నుంచి హోంమంత్రి తానేటి వనితను గోపాలపురానికి జగన్ రాజకీయ బదిలీ చేసిన విషయం తెలిసిందే. అక్కడ ఆమెకు అంతగా పట్టు లేదు. దీంతో కొవ్వూరు రూరల్‌లో తన మాట జవదాటని ఓ ఎస్ఐని ద్వారకాతిరుమలకు రప్పించుకున్నారనే ఆరోపణలున్నాయి. ఇద్దరు ఎస్ఐలు, డీఎస్పీ దూరంగా బదిలీ అయినా సదరు ఎస్ఐకి మాత్రం వనిత నియోజకవర్గంలో పోస్టింగ్ వచ్చింది.నిడదవోలు ఎమ్మెల్యే ఎంతచెబితే అంతని అక్కడి సీఐకి అపవాదు ఉంది.ఆ నేపథ్యంలో ఆయన స్థానాన్ని ఎమ్మెల్యే కాపాడారనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది.

పది రోజుల్లోపే ఎన్నికల షెడ్యూల్?

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ రాబోతుంది. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమైంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె.మాధవీలత ఇప్పటికే అందరినీ అలర్ట్ చేస్తున్నారు. కొత్త జిల్లాల వారీగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ స్థానం ఉంది. ఈఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్‌సభ స్థానం పోలింగ్‌కు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఇప్పటికే సిద్ధం చేశారు. ప్రస్తుతం అవి లాలాచెరువు సమీపంలో కేంద్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గొడౌన్లలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత వీటిని నియోజకవర్గాల వారీ ఆయా ప్రాంతాలకు తరలిస్తారు. పోలింగ్ తర్వాత వీటన్నింటిని ఆదికవి నన్నయ వర్సిటీలో ఏర్పాటు చేసిన రూమ్‌లకు తరలిస్తారు. అక్కడే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ సుమారుగా పూర్తి చేశారు.ఇప్పటికే తుది ఓటర్ల జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నామినేషన్ల పర్వం ముగిసే వరకూ కొత్త ఓటర్లకు ఓటు హక్కు కల్పించనున్నారు. ఇప్పటి వరకూ ఓటర్లను చేర్పించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) కీలక పాత్ర పోషించనున్నారు. ఎన్నికలు ముగిసే వరకూ వారికే అదే ప్రధాన డ్యూటీ. పోలింగ్ తేదీకి ముందు ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్‌లు అందించే బాధ్యత వారిదే. ఇక ఏడు నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను కూడా నియమించారు. వారంతా ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మొదట విడతగా ఎన్ని కల సిబ్బందికి ఈ నెల 25 నుంచి 29 మధ్య శిక్షణ ఇవ్వనున్నట్టు సమాచారం. కింది స్థాయి ఉద్యోగులకు ఏప్రిల్ 3 నుంచి 5లోపు శిక్ష ఉంటుందనే ప్రచారం జరుగుతోంది.ఈ సారి ఎన్నికల విధుల నిర్వహణకు కలెక్టరేట్ కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఉద్యోగుల గ్రూపుల్లో ఈ నెల 16నే షెడ్యూల్ జారీ కావచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలతో పాటు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు సమీపంలో ఉండగా, ప్రభుత్వ ఉద్యోగులకు ఇతర డ్యూటీలు, ప్రజాకర్షక పథకాల అమలు కోసం ఒత్తిడి పెరిగినట్టు సమాచారం.

డీఈవో అబ్రహాం బదిలీ



రాజమహేంద్రవరం,ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సంఘం నిర్దేశాల ప్రకారం జరిగిన బదిలీల్లో తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహాం ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారిగా బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో విజయనగరం జిల్లాకు చెందిన ఉప విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావును తూర్పుగోదావరి జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీఈవోగా అబ్రహాం సుమారు 6 సంవత్సరాల పాటు చేశారు. విభజిత జిల్లాలో రెండేళ్ల పాటు పనిచేశారు. ఆయన హయాంలో పదో తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఒక ఏడాది 98.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది.



పాస్ పుస్తకాలు పరిశీలిస్తున్న పోస్టల్ అధికారులు

తెలికచర్ల పోస్టాఫీస్‌లో స్వాహా

సెలవుపై వెళ్లిన బీపీఎం కన్యాకుమారి..

ఖాతాదారుల ఆందోళన.. తూతూమంత్రంగా విచారణ


నల్లజర్ల,ఫిబ్రవరి 6 : పోస్టాఫీసుల్లో వరుస ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.. స్వాహా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. అయినా చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. నల్లజర్ల మండలం చీపురుగూడెం పోస్టు ఆఫీసులో రూ.15 లక్షలు ప్రజల సొమ్ములు స్వాహా చేసిన పోస్టు మాస్టారు(బీపీఎం)ఇందిర సంఘటన మరువక ముందే తెలికిచర్లలో మరో ఘటన చోటు చేసుకుంది.నల్లజర్ల మండలం తెలికిచర్ల పోస్టాఫీస్‌లో ప్రజలు దాచుకున్న సొమ్ములు స్వాహా చేసినట్టు ఖాతాదారులకు అనుమానం రావడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గత రెండు రోజులుగా తెలికిచర్ల పోస్టాఫీస్‌లో తనిఖీలు జరుగుతున్నాయి. నిడదవోల మేల్ వాచర్ సత్యనారాయణ,మరో సహాయకుడు కలిసి మంగళవారం ఖాతాదారుల పాస్‌పుస్తకాలు తనిఖీ చేశారు.ఇప్పటి వరకు పోస్టు మాస్టర్(బీపీఎం)కన్యా కుమారి ఇంట్లో ఉన్న పోస్టు కార్యాలయాన్ని మరొక చోటికి మార్చారు. బీపీఎం సెలవుపై వెళ్లిపోవడంపై ఖాతాదారులు మరింత ఆందోళన చెందుతున్నారు.తాము దాచుకున్న సొమ్ములు ఎంత వరకు ఖాతాలో ఉన్నాయో పరిశీలించాలని పోస్టాఫీస్‌కు క్యూ కడుతున్నారు. ప్రజల సొమ్ములు లక్షల్లో స్వాహా జరిగితే మేల్ వాచర్ల స్థాయి అధికారులతో విచారణ చేయించడంపై ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చీపురుగూడెం పోస్టాఫీస్‌లో రూ.15 లక్షలు స్వాహా జరిగితే కింది స్థాయి అధికారులు తనిఖీ చేయడం ద్వారా కేవలం రూ.30 వేలు మాత్రమే ఖాతాలో జమ కాలేదని రిపోర్టు ఇచ్చారు. దీంతో ఆ ఉద్యోగి కేసు నుంచి ఇబ్బంది లేకుండా బయటపడిపోయాడు. ప్రజలు మాత్రం మోసపోయారు.దీంతో ప్రజలకు పోస్టల్ విచారణపై నమ్మకంపోయింది.

హీమోఫీలియా ఇంజక్షన్ రూ.13 లక్షలు

రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో బాధితుడికి ఇంజక్షన్

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6 : రక్తం గడ్డకట్టని స్థితిలో ప్రాణాపాయ హీమోఫీలియాతో బాధపడుతున్న రెహాన్(16)కి రాజమహేంద్రవరం జీజీహెచ్ వైద్యులు అత్యంత ఖరీదైన 'ఎమిసుజుమాబ్' అనే ఇంజక్షన్ తొలిడోసు వేశారు. జీజీజీహెచ్‌లో మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీసూర్యప్రభ పర్యవేక్షణలో మంగళవారం వైద్యులు,నర్సింగ్ సిబ్బంది స్విట్జర్లాండ్ నుంచి తెప్పించిన అరుదైన ఇంజక్షన్ ఇచ్చారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో చిరుద్యోగి అయిన భాను,నరసింహారావు దంపతుల కుమారుడైన పదహారేళ్ల రెహాన్ జన్యుపరంగా తలెత్తిన రక్తం గడ్డకట్టని స్థితి వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో గతేడాది సెప్టెంబరు 16న జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో సీఎం జగన్‌ను రెహాన్ తల్లిదండ్రులు కలిసి తమ ఆవేదన చెప్పుకున్నారు. సీఎం సహాయనిధి నుంచి రూ.13 లక్షలు మంజూరుకు ఆదేశాలలివ్వడంతో కలెక్టర్ మాధవీలత ప్రభుత్వ ఆసుపత్రికి ఇంజక్షన్లు చేరేలా చర్యలు తీసుకున్నారు. నాలుగు వారాలపాటు ఎనిమిది డోసుల్లో వైద్యం అందిస్తామని పేర్కొన్నారు.

చనిపోయినా..బతికే!




దేవరపల్లి మండలం కురుకూరు తుది ఓటరు జాబితాలో ప్రచురితమైన 10 మంది చనిపోయిన వారి ఓట్లు

- గ్రామగ్రామాన మృతుల ఓట్లు
- అవాక్కవుతున్న కుటుంబీకులు
- తప్పులతడకగా తుది జాబితా
- పరిశీలనపై అనుమానాలు
- తొలగించాలని డిమాండ్
- ఓటర్ల జాబితాలో సిత్ర విసిత్రాలు

గోపాలపురం, ఫిబ్రవరి 6 : ఓటర్ల జాబితాలు చూసి జనం ఆశ్చర్యపోతున్నారు.. అవాక్కయి పోతున్నారు.ఎందుకంటే చాలా చోట్ల ఎప్పుడో చనిపోయిన ఓటర్లే ఎక్కువగా దర్శనమిస్తున్నారు. అయినా మార్పులపై అధికారులేం ప్రకటన చేయడం లేదు. కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో బీఎల్‌వోల పని తీరులో మార్పు రాలేదనడానికి ఓటర్ల జాబితాలు తప్పుల తడకగా ఉండడమే నిదర్శనం. వాదాలకుంట 26 పోలింగ్ కేంద్రంలో గత కొన్నేళ్ల కిందట గ్రామాన్ని విడిచి వెళ్లిన వీవీఎస్ఎస్ దత్తు యారమిల్లి ఓటు నేటికి ఓటర్ల జాబితాలో తొల గించడం కానీ ఆ ఓటును ఓటర్ల జాబితా నుంచి బదిలీ చేయడం కానీ జరగలేదు. కరిచర్ల గూడెం 23వ బూత్‌లో చిరిచోళ్ళ వెంకటలింగంతో పాటు మరో 23 మంది ఓటర్లు కొన్ని నెలల కిందట మృతిచెందారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాలు నిర్వహించ డంతో పాటు మార్పులు, చేర్పులు సవరణల్లో ఓటు నమోదు,మృతిచెందిన వారి పేర్లు తొలగించేం దుకు ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాలు నిర్వహించినప్పటికిక్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు లో మాత్రం మార్పు రాలేదు.దీంతో 23 పోలింగ్ బూత్‌లో మృతి చెందిన వారి సంఖ్య 24, తమ పోటోలు తామే గుర్తించలేని ఓట్లు 8 ఉన్నాయి.

కురుకూరులో 10 ఓట్లు..

దేవరపల్లి, ఫిబ్రవరి 6 : దేవరపల్లి మండలం కురుకూరులో 1200 ఓట్లు ఉండగా సగం జాబితా పరిశీలించేటప్పటికే 10 మంది మృతుల ఓట్లు తొలగించలేదు. చిన్న గ్రామమైన కురు కూరులో బీఎల్‌వో,వీఆర్వోలు ఓట్ల తొలగింపులో నిర్లక్ష్యవైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మండలంలోని అన్ని గ్రా మాల్లో తప్పుల తడకలుగా ఓటర్ల జాబితా దర్శన మిస్తున్నాయి. కురుకూరు గ్రామంలో సూర్యచం ద్రం ఆలపాటి, కృష్ణారావు కొయ్యలమూడి, రాజా రావు బేతిన, అన్నపూర్ణ కొయ్యలమూడి, రామకృష్ణ కొయ్యలమూడి,వెంకటరత్నం బేతిన, లక్ష్మీకాంతం మల్లెల, శ్రీరామకృష్ణారావు బేతిన, సక్కుబాయి నల్లూరి, సీతారత్నం ముక్కాముల చాలా కాలం కిందట చనిపోయారు. ప్రస్తుతం ఆ పది మంది ఆత్మలకు ఓట్లు ఉన్నాయి. అధికారులు వెంటనే మృతుల ఓట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నారనే దానికి ఈ రెండు ఓట్లే నిదర్శనం.. గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన వీవీఎస్ఎస్.దత్తు యారమిల్లి, కరిచర్లగూడేనికి చెందిన వెంకటలింగం చిరిచోళ్ల చాలా కాలం కిందట మృతిచెందారు. అయితే ప్రస్తుతం వీరిద్దరి ఓట్లు ఇలా జాబితాలో దర్శనమివ్వడంతో కుటుంబీకులు అవాక్కయ్యారు..

ఎవరి కోసం.. సంతకం!



120 ఇళ్ల పట్టాలపై తహశీల్దార్ పాత తేదీలతో సంతకాలు చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

- బిక్కవోలులో రెవె..న్యూ రూల్
- బదిలీపై వెళ్లిన తహశీల్దార్ సండే రాక
- 120 ఇళ్ల పట్టాలపై సంతకాలు?
- పాత తేదీలో చేయడంపై అనుమానాలు
- స్థలాలు అమ్ముకున్నారని ఆరోపణలు
- కలెక్టర్‌కు రామకృష్ణారెడ్డి ఫిర్యాదు

అనపర్తి, ఫిబ్రవరి 6 : ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో అధికార పార్టీ ఆగడాలు మరింత పెచ్చుమీరుతున్నాయి. జగనన్న కాలనీలో నాడు దారి మార్గాల కోసం వదిలిపెట్టిన భూమినీ నేడు వదలకుండా ఇళ్ల పట్టాల పంపిణీకి ప్రయత్నాలు చేస్తున్నారు. బదిలీపై వెళ్లిన అధికారిని పిలిచి మరీ పాత తేదీల్లో సంతకాలు చేయించి పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారు.. ఇంత చేస్తున్నదీ అర్హులైన లబ్ధిదారుల కోసం కాకుండా పైసల కోసమేనని గ్రామంలో ప్రచారం సాగుతోంది.. ఇదంతా మండల కేంద్రమైన బిక్కవోలులో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సీన్.. బిక్కవోలు గ్రామంలో జగనన్న కాలనీకి రెండు చోట్ల స్థలాలను సేకరించారు. లేఅవుట్ 1 కోసం 18.19 ఎకరాల భూమిని సేకరించి 730 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. లేఅవుట్ 2కోసం 9.45 ఎకరాల భూమిని సేకరించి 284 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ రెండు లేఅవుట్ల వద్ద పక్కనే ఉన్న రైతులకు దారి మార్గం ఇవ్వకుండా పూర్తి స్థలాలుగా విభజించారని రైతులు అడ్డుకోవడంతో అక్కడ ఇవ్వవలసిన 120 పట్టాలను పెండింగ్‌లో ఉంచారు. నాటి నుంచి నేటి వరకు ఆ పట్టాల జోలికి పోలేదు. అయితే గత కొద్ది రోజులుగా ఆ పట్టాలను పంపిణీ చేసేందుకు వైసీపీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. చివరకు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసుకునే సమయానికి అధికారులకు ఎన్నికల బదిలీలు రావడంతో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ పోసిబాబు గత నెల 30న బదిలీపై వెళ్లిపోయారు. జాబితా సిద్ధం చేసుకున్న వైసీపీ నేతలకు తహశీల్దార్ సంతకాలతో పనిపడడంతో ఈ నెల 4న ఆదివారం మధ్యాహ్నం రప్పించి సచివాలయ కార్యాలయంలో 120 ఇళ్ల పట్టాలపై సంతకాలు చేయించారు. అయితే ఈ పట్టాలను నాయకులు రూ.1.50 లక్షల నుంచి రూ.2లక్షల వరకు విక్రయించారని ప్రచారం జరగడంతో విషయం పెద్దదైంది. మండల టీడీపీ నాయకులు విషయాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి వివరించడంతో ఆయన సోమవారం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారులను నిలదీశారు. దీనిపై తనకేమీ తెలియదని డిప్యూటీ తహశీల్దార్ చెప్పడంతో సంతకాల సమయంలో అక్కడే ఉన్న వీఆర్‌వో అశోక్‌ను పిలిపించి ప్రశ్నించారు. దీంతో ఆయన తహశీల్దార్ ఆదివారం వచ్చి 120పట్టాలపై సంతకాలు పెట్టి వెళ్లిన మాట వాస్తవమేనని చెప్పారు. ఏ తేదీలతో సంతకాలు చేశారని ప్రశ్నించగా పాత తేదీలతో సంతకాలు చేశారని చెప్పారు. దీనిపై రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు వైసీపీ నేతలతో కలిసి పాత తేదీలతో సంతకాలు చేయాల్సి అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. దీనిపై మంగళవారం రాజమహేంద్రవరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాదవీలతకు ఫిర్యాదు చేశారు. విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

సంతకాలు ఇప్పుడు చేసినవి కాదు..

గత నెల 30న విధుల నుంచి రిలీవ్ అయిన మాట వాస్తవమే.. ఆదివారం బిక్కవోలు వచ్చిన మాట వాస్తవమే.. అయితే పాత తేదీలతో సం తకాలు చేసినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అవి ఎప్పుడో సంతకాలు చేసినవి ఇప్పుడు చేయలేదన్నారు. బదిలీపై వెళితే బిక్కవోలు రాకూడదా అని ప్రశ్నించడం కొసమెరుపు..

- పోసిబాబు, బిక్కవోలు నుంచి బదిలీ అయినా తహశీల్దార్

రైతు బజార్లలో నిలకడ..
బహిరంగ మార్కెట్‌లో బాదుడు

- తేడాలు గమనించి విస్తుపోతున్న సామాన్యులు
- బెండ ధర పైపైకి.. మార్కెట్‌లో వెల్లుల్లి కిలో రూ.400




రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6: కూరగాయల ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి. బెండ ధర మినహా మిగిలిన వారి ధరలు ఫర్వాలేదనిపిస్తున్నాయి. అయితే ఇదంతా రైతు బజార్లలోనే..బహిరంగ మార్కెట్‌లో బాదుడు మామూలే.. వాస్తవానికి కొద్దిరోజులుగా కూరగాయల ధరల్లో నిలకడ కొనసాగుతోంది. గత నవంబరు, డిసెంబరులో కురిసిన వర్షాలకు కడియం, కడియపుసావరం, సీతానగరం, కూనవరం తదితర ప్రాంతాల్లో కూరగాయల పంటలు, పాదులు కుళ్లిపోయాయి. పంటలన్నీ పాడై పోవడంతో అన్ని రకాల కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. ఏం కొనాలి, ఏం తినాలి అన్నట్టుగా సామాన్యులు, మధ్యతరగతి ప్రజల పరిస్థితి తయారైంది. ఆ తర్వాత కూరగాయలు సాగు చేసే రైతులు మళ్లీ నారు పోసి సాగు మొదలెట్టడంతో ఇప్పుడు అన్ని రకాల కూరగాయలు పుష్కలంగా దొరుకుతున్నాయి. అయితే, ధరల తగ్గుదల ప్రయోజనం రైతుబజార్లలో మాత్రమే దొరుకుతోంది. బహిరంగ మార్కెట్లలో ఎప్పటిలానే ధరల దోపిడీ కొనసాగడం గమనార్హం. రైతుబజార్లలోని రేట్ల కంటే రెట్టింపు ధరలకు బహిరంగ మార్కెట్లలో విక్రయాలు సాగుతున్నాయి. ఎప్పుడూ హై రేటు పలికే దొమ్మేరు వంకాయలు రైతు బజార్లలో కిలో రూ.32కే దొరకడం విశేషం. అలాగే రూ.100పైనే ఉండే చిక్కుడు కాయలు రూ.26, 38కే దొరుకుతున్నాయి. ఒక్క బెండకాయ ధర మాత్రం మెండుగా ఉంది. బెండకాయల ధర మాత్రం కిలో రూ.44 ఉంది. స్థానికంగా బెండకాయల దిగుబడులు అందుకోకపోవడం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి రావడంతో వీటి ధరలు కాస్త ఎక్కువగా ఉన్నాయని రైతులు చెబుతున్నారు.

బహిరంగ మార్కెట్లలో బాదుడే ..


రైతు బజార్లలో కూరగాయల ధరలు ఎంత తగ్గినా బహిరంగ మార్కెట్లలో మాత్రం బాదుడు కొనసాగుతోంది. రైతు బజార్లలోని రైతులు కొందరు కొన్ని రకాల పంటలు సాగు చేస్తుంటారు. ప్రధానంగా టమోట, కొన్ని రకాల వంకాయలు, బెండ, బీర, దొండ వంటివి పండిస్తారు. మరికొంతమంది అరటికాయలు, కాలీఫ్లవర్, పొట్లకాయలు, ఆనబకాయలు వంటివి సాగు చేస్తారు. కానీ, మార్కెట్ అవసరాలకు ఇవి ఏమాత్రం సరిపడవు. దీంతో వీళ్లు కూడా హోల్‌సేల్ మార్కెట్లను ఆశ్రయిస్తారు. రాజమహేంద్రవరంలో ప్రధానమైన రంభ-ఊర్వశి కూరగాయల మార్కెట్, రావులపాలెం సమీపంలోని మడికి, దొమ్మేరు వంటి మార్కెట్ల నుంచి బహిరంగ మార్కెట్లలోని వ్యాపారులు, రైతుబజార్లలోని రైతులు సరుకు తెచ్చుకుంటారు. కానీ, ధరల్లో మాత్రం రైతుబజార్లకు, బహిరంగ మార్కెట్లకు రెట్టింపు వ్యత్యాసం ఉంటోంది. దీంతో బహిరంగ మార్కెట్లు, చిల్లర మార్కెట్లలో కొనుగోలు చేసే పేదలు, సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉదాహరణకు రైతు బజార్లలో కిలో బెండకాయలు రూ.44గా ఉంది. ఇక్కడ ఇదే అత్యధిక ధర అనుకుంటే, బహిరంగ మార్కెట్లో మాత్రం బెండకాయల ధర రూ.80 వరకూ ఉంది. అలాగే, ఇతర కూరగాయల ధరలు రెట్టింపు పలుకుతున్నాయి. మార్కెట్లో ధరల పెరుగుదలను నియంత్రించాల్సిన మార్కెటింగ్ శాఖ, ఇతర అధికార వ్యవస్థలు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో తాము దోపిడీకి గురవుతున్నామనే భావన సామాన్యులు, మధ్యతరగతి ప్రజానీకంలో వ్యక్తమవుతోంది.

కన్నీళ్లు పెట్టిస్తున్న వెల్లుల్లి

వెల్లుల్లి ధర కన్నీళ్లు పెట్టిస్తోంది. వందా రెండొందలు కాదు ఏకంగా రూ.400కు పెరిగిపోయింది. పావుకిలో పాయలు కావాలంటే రూ.100 రూపాయలు ఇవ్వాల్సిందే.. వంటకాల్లో వెల్లుల్లి వేయడం అనేది సర్వసాధారణం. అలాంటిది ఇప్పుడు దాని ధర అమాంతం పెరగడంతో ఏం చేయాలో సామాన్యులకు తోచడం లేదు. వంద రూపాయలు పెట్టి పావు కిలో కొన్నా రెండు రోజులు, మూడు రోజులకు మించి రావు. దీంతో చాలా మంది తమ వంటకాల్లో వెల్లుల్లిని మినహాయిస్తున్నారు. దిగుమతుల ప్రభావంతో ధర పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.



రేపు బ్రహ్మసమేధ్యం తీర్థం



కాట్రేనికోన, ఫిబ్రవరి 6: కాట్రేనికోన మండలం పల్లం గ్రామ శివారు సముద్రతీరాన బ్రహ్మసమేధ్యం ఉంది. ప్రతి ఏటా చొల్లంగి అమావాస్య రోజున ఇక్కడ తీర్థం జరుగుతుంది. చొల్లంగి రోజున సముద్ర స్నానాల కోసం జిల్లా వ్యాప్తంగా పలువురు ఇక్కడికి తరలి రావడం ఆనవాయితీ. ఈ నెల 8న బ్రహ్మసమేధ్యంలో చొల్లంగి తీర్థానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఆ రోజు తెల్లవారుజామున సముద్ర గర్భం నుంచి వచ్చే సూర్యోదయాన్ని తిలకించేందుకు భక్తులు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. సూర్యోదయ సుందర దృశ్యాన్ని వీక్షించిన అనంతరం సముద్రంలో స్నానమాచరిస్తారు. బ్రహ్మసమేధ్యంలో కాలభైరవస్వామి కొలువు తీరి ఉన్నాడు. ఈ ప్రదేశంలో ఆయన పాద ముద్రలు పురాణాలకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వీటిలో శంఖుచక్రాలు, వింజామరలు నేటికీ కనిపించడం ఈ క్షేత్ర ప్రసిద్ధికి తార్కాణం. చొల్లంగి అమావాస్య రోజున ఈ ఆలయ ఆవరణలో సంతానం లేని స్త్రీలు స్వామిని ఆరాధించి నిద్రిస్తే కలిగే స్వప్నంలో అరటి పండ్లు, కొబ్బరికాయలు, గుమ్మడి కాయలు కన్పిస్తే సంతానం కలుగుతుందని నమ్మకం. అమలాపురం డీఎస్పీ మహేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మిడివరం సీఐ కొండయ్య, ఎస్ఐ నాగేశ్వరరావు తీర్థంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

11న వేమగిరిలో దళిత గర్జన సభ



సమావేశంలో మాట్లాడుతున్న జీవీ శ్రీరాజ్

రాజమహేంద్రవరం సిటీ/రూరల్ ఫిబ్రవరి 6: దళితులను అన్నివిధాల మోసం చేసిన సీఎం జగన్‌కు ఈనెల 11న వేమగిరిలో నిర్వహించే దళిత సింహగర్జన సభ కనువిప్పు కలిగించబోతుందని అమలాపురం మాజీ ఎంపీ జీవి హర్షకుమార్ తనయుడు జీవీ శ్రీరాజ్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన దళిత జాతులకు మేలు చేస్తారని వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక జగన్ పూర్తిగా దళితులను నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి సబ్‌ప్లాన్ నిధులను నవరత్నాల పేరుతో దారి మళ్లించారని, మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్ అంటూ దళితులను విభజించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించారన్నారు. ఇప్పటికైన దళిత జాతి వర్గాలు మేల్కొని తమ నిరసన గళం వినిపించాలని శ్రీరాజ్ పేర్కొన్నారు. హర్షకుమార్ నేతృత్వంలో వేమగిరిలో జరిగే దళిత గర్జన సభలో దళితులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. దళిత నాయకులు వరిగేటి కిరణ్, కొమ్ము ప్రభాకర్‌రావు, తెనాలి కిరణ్, ఇందుగుమిల్లి చిరంజీవి, పసలపూడి పాపారావు, పౌరోజు మాణిక్యాలరావు, తాతపూడి సత్యనారాయణ, ఫౌరోజు చిరంజీవి పాల్గొన్నారు.

నేటి నుంచి పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల యాత్ర

9న కొవ్వూరులో రచ్చబండ.. అదేరోజు సాయంత్రం తునిలో రోడ్ షో



మాట్లాడుతున్న పీసీసీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పద్మశ్రీ

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఈనెల 7నుంచి రాష్ట్రంలో యాత్ర చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 7న బాపట్ల నుంచి యాత్ర ప్రారంభిస్తారని, ఈ యాత్ర ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో రూరల్ ప్రాంతాల మీదుగా సాగుతుందన్నారు. 8న సాయంత్రం ఏలూరు జిల్లా దెందులూరుకు చేరుకుని రోడ్ షో నిర్వహిస్తారని, అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. 9న ఉదయం కొవ్వూరు చేరుకుని అక్కడ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. బడుగు బలహీనవర్గాల సమస్యలపై చర్చిస్తారని చెప్పారు. అనంతరం అదే రోజు సాయంత్రం కాకినాడ జిల్లా తునిలో రోడ్‌షో నిర్వహించి బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఈ యాత్రలో షర్మిళారెడ్డి వెంట సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, పల్లంరాజు, రుద్రరాజు, కేవీపీ రామచంద్రరావు తదితర ముఖ్య నేతలు ఉంటారని చెప్పారు. షర్మిళారెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు కావడం తట్టులేక ఓటమి భయంతో గజదొంగలు ఏ1 జగన్, ఏ2 విజయసాయిరెడ్డి దొంగల ముఠా తప్పుడు ఆరోపణలు చేస్తోందని పద్మశ్రీ మండిపడ్డారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు, 25 ఎంపీ స్థానాల్లోను కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని పద్మశ్రీ స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, పీసీసీ ప్రధాన కార్యదర్శులు బోడా వెంకట్, ముళ్ళ మాధవ్, పెదిరెడ్డి సుబ్బారావు, తాళ్ళూరి విజయకుమార్, చిన్నం మురళీకృష్ణ, వైఏ వడయార్, గడ్డం సాయిబాబా, మహ్మద్ అమర్జహ బేగం, మార్టిన్ లూథర్ పాల్గొన్నారు.

370 కిలోల గంజాయి స్వాధీనం



నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

జగ్గంపేట, ఫిబ్రవరి 6: కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని రామవరం జాతీయ రహదారిని ఆనుకున్న హర్యానా రాజస్థాన్ దాబా హోటల్ వద్ద ఒక కంటైనర్ లారీలో ప్రత్యేక అరలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని జగ్గంపేట సీఐ లక్ష్మణరావు స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. సీఐ తెలిపిన వివరాలు ప్రకారం... హరియాణాకు చెందిన ఇబ్రహీం, జూన్డ్‌లు ఒడిసాలోని చిత్రకొండ గ్రామంలో మోటూ అనే వ్యక్తి వద్ద 370 కిలోల గంజాయిని కొనుగోలు చేసి తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. మోటు ఈ గంజాయిని ముందు రోజు గండేపల్లి మండలం మురారి గ్రామంలోని పోలవరం కెనాల్ వద్ద తీసుకువచ్చి తుప్పల్లో దాచి ఇద్దరు వ్యక్తులకు సరుకు అప్పగించారన్నారు. ఇబ్రహీం, జూన్డ్‌లు మహారాష్ట్రకు చెందిన సీక్రెట్ అరతో కూడిన కంటైన్ లారీలో ఈ గంజాయి నింపుకుని తరలిస్తుండగా మార్గం మధ్యలో లారీ మరమ్మత్తులకు గురవడంతో రామవరం దాబా వద్ద రిపేరు చేయిస్తుండగా జగ్గంపేట ఎస్ఐ నాగార్జునరాజు సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని 370 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 3 సెల్‌ఫోన్లు, రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. మోటూ పరారీలో ఉన్నాడని త్వరలో అతన్ని అరెస్ట్ చేస్తామని సీఐ తెలిపారు.

చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రతో సమగ్ర అధ్యయనం



సమావేశంలో మాట్లాడుతున్న సబ్బతి ఫణీశ్వరరావు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 6: చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర ద్వారా రాష్ట్రంలో ఉద్యోగ, కార్మిక, భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను అధ్యయనం చేసి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు నివేదించనున్నట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణీశ్వరరావు చెప్పారు. బస్సు యాత్ర ముగింపు సందర్భంగా ముమ్మిడివరంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు స్వగృహం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో ఫణీశ్వరరావు మాట్లాడుతూ జనవరి 6వ తేదీన శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నుంచి ప్రారంభమైన బస్సుయాత్ర ఈ నెల 4న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంతో ముగిసిందన్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో 3347 కిలోమీటర్లు మేర బస్సు యాత్ర సాగిందని, ఈ బస్సు యాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని రంగాల్లోను ఉద్యోగులు, కార్మికుల సమస్యలను గుర్తించామన్నారు. 2024 ఎన్నికల్లో టీఎన్‌టీయూసీకి ఒక ఎమ్మెల్యే సీటు కేటాయించాలని రాష్ట్ర నాయకత్వం ప్రతిపాదించి టీడీపీ అధిష్ఠానానికి నివేదించినట్లు చెప్పారు. టీఎన్‌టీయూసీ తరపున అభ్యర్థిగా తన పేరును సూచించినట్లు కూడా ఫణీశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫణీశ్వరరావును సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షుడు కుసుమ సూర్యమోహనరావు, యర్రమోతు ధర్మరాజు, అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గ అధ్యక్షుడు వలవల శివరావు, నక్కా రామకృష్ణ, ముమ్మిడివరం ప్రధాన కార్యదర్శి బూరగ శ్రీనివాస్ కల్యాణ్, నాయకులు గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, మెండి కమల, యాళ్ల ఉదయ్, సబ్బతి రాంబాబు, గెడ్డం శ్రీనివాసరావు, పాయసం చిన్నీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

18న రికార్డు అసిస్టెంట్లకు పరీక్ష

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కరోనా విపత్తు కారణంగా నోటిఫికేషన్ నెం.1/2019కి సంబంధించి వాయిదా పడిన రెండు రికార్డు అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్షను ఈ నెల 18న నిర్వహిస్తున్నామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ గంధం సునీత తెలిపారు. గోకవరం బస్టాండ్ సమీపంలోని రాజమహేంద్రి డిగ్రీ కళాశాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్ష కోసం షార్ట్ చేసిన జాబితాలో ఉన్న అభ్యర్థులకు రిజిస్టరు పోస్టు ద్వారా హాల్ టికెట్లు పంపించామని, అయితే ఆ చిరునామాలో లేకపోవడంతో కొన్ని వెనక్కు తిరిగి వస్తున్నాయన్నారు. అలాంటి వారు రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

ఏజెన్సీలో చికెన్‌సెల్ గుర్తించేందుకు నమూనాల సేకరణ



సమీక్ష నిర్వహిస్తున్న సూరజ్ గనోరే

రంపచోడవరం, ఫిబ్రవరి 6: ఏజెన్సీలో చికెన్ సెల్ వ్యాధి ఉన్నవారిని గుర్తించేందుకు రక్త నమూనాలను స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే తెలిపారు.ఐటీడీఏ కార్యాలయం సమావేశపు హాలు నుంచి మంగళవారం ఆయన వైద్యాధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రతి గ్రామం, పాఠశాలల్లో చికెన్ సెల్ పరీక్షలు నిర్వహించేందుకు 79,425 కిట్లు వచ్చాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చికెన్ సెల్ బాధితులకు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏడీఎంహెచ్‌వో జి.ప్రకాశం, వైద్యాధికారులు రాధిక, కెల్విన్, సాహిని, ఎంపీహెచ్‌వో పీటర్, జీసీసీ డీఎం పార్వతీశ్వరరావు, ఏపీడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతుల నుంచే పరిశోధనలు మొదలవ్వాలి



రైతులకు బదనికలు అందిస్తున్న సుశీల్

అంబాజీపేట, ఫిబ్రవరి 6: రైతుల భాగస్వామ్యంతో వ్యవసాయ ఉద్యాన పరిశోధనలు, ప్రయోగాలు జరగాల్సి ఉందని అఖిల భారత జీవ నియంత్రణ సమన్వయ పథకం డైరెక్టర్ అండ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎస్ సుశీల్ అభిప్రాయపడ్డారు. అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రంలో జరుగుతున్న పరిశోధనలు రైతులకు ఎప్పటికప్పుడు తెలియచేయాలన్నారు. జీవ నియంత్రణ బదనికలను ఉపయోగించడం వల్ల ఆశించిన స్థాయిలో దిగుబడులు సాధించవచ్చునన్నారు. స్థానిక పరిశోధన కేంద్రంలో జీవ నియంత్రణ ప్రయోగశాలలు, పరిశోధనలు పరిశీలించారు. బదనికల తయారీ, వినియోగం గురించి పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎన్‌బీవీ చలపతిరావు సుశీల్‌కు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక పరిశోధన కేంద్రంలో ఉత్పత్తి చేస్తున్న బదనికలు, జీవనియంత్రణ శిలింద్ర నాశినలను రైతులకు సుశీల్ అందించారు. అనంతరం గోదావరి ఇంటిగ్రేటెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఛైర్మన్ కొవ్వూరి త్రినాథ్‌రెడ్డి, వైఎస్సార్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు పరిశోధన కేంద్రంలో సుశీల్‌ను కలిశారు. గిఫ్ట్ కంపెనీ ఎఫ్‌పీవో ద్వారా బయలాజి కల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి రుగోస్ నివారణకు బదనికలు తయారు చేయనున్నట్లు వివరించారు. రైతు ఉత్పత్తిదారు సంస్థ ద్వారా బదనికలు తయారు చేసే తొలి బయలాజికల్ ల్యాబ్ ఇదేనన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డాక్టర్ జి.శివకుమార్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీదేవి, కొవ్వూరు డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ జి.రామానందం, శాస్త్రవేత్తలు డాక్టర్ వి.గోవర్ధనరావు, బి.నీరజ, వి.అనూష, ఎ.కిరీటి పాల్గొన్నారు.

కోతి దాడిలో పలువురికి గాయాలు



గొల్లప్రోలు రూరల్, ఫిబ్రవరి 6: కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో కోతి(అలబండ) పలువురిపై దాడి చేసి విచక్షణారహితంగా కరవడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన చేదులూరి సత్యవేణికి తీవ్రంగా గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని స్థానికంగా ఉన్న ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. గొల్లప్రోలు జడ్పీటీసీ సభ్యుడు ఉలవకాయల నాగలోవరాజు విషయాన్ని కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. బవురువాక, అగ్రహారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వై.బాబూరావు, పి.లావణ్య తదితరులు బాధితులను పరామర్శించారు. కోతుల కోసం గాలింపు చేపట్టారు.

లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న గంధం సునీత

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ గంధం సునీత ఆదేశించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం పొందే అర్హత ఉన్న సమస్యలను గుర్తించి సదరు జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల వారూ రాజీ మార్గం ద్వారా అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని సత్వరమే పొందవచ్చన్నారు. సమావేశంలో మునిసిపల్, కార్మిక, విద్యుత్, టెలికాం, బ్యాంకింగ్, ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్‌ఫండ్స్ శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) డైరీని కోర్టు ఆవరణలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు, రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీవీబీ రాజు, ప్రధాన కార్యదర్శి కవి హనుమంతరావు, న్యాయవాదులు సురేశ్, కె.సోమశేఖర్, ఎస్.లక్ష్మణరావు, సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షను రూపుమాపడానికి సాగుతున్న ఉద్యమాలకు కరదీపికగా ఈ డైరీ ఉపయోగపడుతుందని ప్రశంసించారు. దేశంలో అన్ని వర్గాల వారూ కలిసిమెలిసి ఉంటే దేశం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. పేదల కోసం పోరాడే కమ్యూనిస్టులు, దళిత సంఘాలు.. 'లాల్ నీల్' ఏకమై పోరాడినప్పుడే దళిత హక్కుల పరిరక్షణ జరుగుతుందని అన్నారు.

ఆర్టీసీ బస్సులో డీజిల్ చోరీ

తుని రూరల్, ఫిబ్రవరి 6: కాకినాడ జిల్లా తుని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో డీజిల్ చోరీకి గురైంది. తుని నుంచి రౌతులపూడికి స్కూల్ పిల్లలతో వెళ్లిన ఏపీ 29జెడ్ 0490 ఆర్టీసీ బస్సు రౌతులపూడిలో పోలీస్‌స్టేషన్ దగ్గరలో పార్కింగ్ చేసి ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయిల్ ట్యాంకర్ తాళం పగలకొట్టి సుమారు 250 లీటర్ల డీజిల్ చోరీకి పాల్పడ్డారు. అయితే చోరీకి గురైన డీజిల్‌ను బస్సు డ్రైవర్‌ను నుంచి రికవరీ చేసి విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు డిపో అధికారులు పూనుకున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పార్కింగ్ చేసిన వాహనాల్లో ఇంధనం మాయమవడం, వాహనాల బ్యాటరీలు చోరీకి గురవడం పరిపాటిగా మారిందని పలువురు అంటున్నారు.

ఆర్టీసీ బస్సు దిగుతూ కిందపడి వ్యక్తి మృతి

కొత్తపల్లి/జీజీహెచ్,ఫిబ్రవరి 6: ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్ దిగుతూ జారి పడిన సంఘటనలో వృద్ధుడు మృతి చెందాడు. ఉప్పాడకు చెందిన రెడ్నం సత్యనారాయణ(73) కిరాణా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుంటారు. మంగళవారం మధ్యాహ్నం వ్యాపారం నిమిత్తం సరుకుల కొనుగోలుకు కాకినాడ వెళ్లి ఉప్పాడ తిరుగు ప్రయాణమ య్యారు. ఉప్పాడలో బస్ దిగుతూ జారిపడి తీవ్రగాయాలపాలయ్యారు. వెంటనే అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించే క్రమంలో సత్యనారాయణ మార్గ మధ్యంలో మృతి చెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌కు ఏడాది జైలు

గొల్లప్రోలు రూరల్, ఫిబ్రవరి 6: కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన టాక్సీ డ్రైవర్‌కు ఏడాది జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ పిఠాపురం అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.లీలాసాయిసుభాష్ తీర్పు చెప్పారు. శంఖవరం మండలం కత్తిపూడికి చెందిన సలపరెడ్డి పాండురంగారావు(38) ఒక మహిళతో మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా, గొల్లప్రోలు మండలం కొత్త వజ్రకూటం వద్ద రాజమహేంద్రవరం నుంచి కత్తిపూడి వెళుతున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో పాండురంగారావుతో పాటు గుర్తు తెలియని మహిళ మరణించారు. 2018 ఏప్రిల్ 3న సంఘటన జరగగా అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమయిన విశాఖ జిల్లా గోపాలపట్నానికి చెందిన కారు డ్రైవర్ సలపు సత్తిబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదాలు అనంతరం నేరం రుజువు కావడంతో జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఏపీపీ ఆకుల నాగలీలా రోజా ప్రాసిక్యూషన్ నిర్వహించగా, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ బాలాజీ, కోర్టు కానిస్టేబుల్ వై.రాజాబాబులు సాక్షులను హాజరు పరచడంలో సహకరించారు.

కోరుకొండ తహసీల్దార్‌గా రాజ్యలక్ష్మి

కోరుకొండ, ఫిబ్రవరి 6: కోరుకొండ తహసీల్దార్‌గా డి.రాజ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లా కమిడిముక్కల మండలం నుంచి బదిలీల్లో భాగంగా ఆమె కోరుకొండ వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన బి.హరిగోపాలపాపారావు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్యలక్ష్మి, కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ నరేష్, సిబ్బంది, వీఆర్వోలు మర్యాదపూర్వకంగా కలిశారు.



డి.రాజ్యలక్ష్మి

ఏజెన్సీ సమాచారం

గోదావరి కేంద్రంగా టేకు కలప స్మగ్లింగ్

కూనవరం, ఫిబ్రవరి 6: గోదావరి నది కేంద్రంగా టేకు కలప స్మగ్లింగ్ జోరుగా జరుగుతోంది. మండలంలో దట్టమైన అడవులు ఉండటంతో ఈ అడవుల్లో టేకు కలపను ఇతర జిల్లాలకు అక్రమంగా తరలిస్తున్నారు. పోలిపాక, గొమ్ముగూడెం, కూనవరం తదితర గోదావరి పాయింట్లను ఎంచుకుని అక్కడి నుంచి గోదావరి ఎదురుగా ఉన్న జిల్లాలు అయిన ఏలూరు, కృష్ణా తదితర జిల్లాలకు ఇక్కడి నుంచి కలప తరలిపోతుంది. ఇప్పటికే అడవుల్లో ఉన్న టేకు కలపను స్మగ్లర్లు పూర్తిగా నరికివేస్తున్నారు. బయట జిల్లాల్లో టేకు కలపకు విపరీతమైన డిమాండ్ ఉండడంతో ఇక్కడ తక్కువ ధరలకు కొని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఫారెస్టు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా చర్యలు: పీవో



ఆశ్రమ పాఠశాలలో భోజనం చేస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం, ఫిబ్రవరి 6: విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే చెప్పారు. మంగళవారం రాత్రి స్థానిక బాలికల పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. తరగతి గదులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు.

నిరుపేద గిరిజనులకు రగ్గులు పంపిణీ



మోతుగూడెం, ఫిబ్రవరి 6: చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న గ్రామాలు ఫోర్ బై, ఒడియా క్యాంపు, రాజు క్యాంపులో గిరిజనులకు ఏపీ జెన్కో లోయర్ సీలేరు సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ కె. వెంకటేశ్వరరావు దంపతులు రగ్గులు, దుస్తులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుమార్తె హారిక పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. శ్రీ సద్గురు ప్రసన్న సాయిబాబా, ఆలయ కమిటీ సభ్యులు వప్పు విశ్వనాథం భగవాన్, వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వై.రామవరం ఎంపీడీవోగా రవికిశోర్



వై.రామవరం, ఫిబ్రవరి 6: వై.రామవరం ఎంపీడీవోగా పి.రవికిశోర్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విధుల్లోకి చేరారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం నుంచి ఆయన ఇక్కడకు బదిలీ అయ్యారు.

విద్యార్థులకు ఆరోగ్య శిబిరం

మోతుగూడెం, ఫిబ్రవరి 6: మండలంలోని తులసిపాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 290 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా 16 మంది అనారోగ్య లక్షణాలు ఉండగా, ఒకరికి పాజిటివ్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించారు. ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలన్న దానిపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు, పోషకాహారం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి రెండు లక్షలు అందిస్తున్న నాయకులు

వరరామచంద్రాపురం, ఫిబ్రవరి 6: ఇటీవల రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త కోట్ల వరదరాజు లు మృతి చెందడంతో ఆ కుటుం బానికి టీడీపీ నాయకులు మంగళవారం ఆర్థిక సాయం అందించా రు. తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి, ప్రభుత్వ ఇన్సూరెన్స్ నుంచి వచ్చిన రెండు లక్షల రూపాయలను మంగళవారం వరదరాజులు భార్య కోట్ల భార్గవికి మండల తెలుగుదేశం నాయకులు సాయాన్ని అందించారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ సభ్యుడు వాళ్ళ రంగారెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ జడ్పీ టీసీ ముత్యాల రామారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్ర నరేష్‌కుమార్, కార్యదర్శి బురక కన్నారావు, నియోజకవర్గ అధ్యక్షుడు బీరక సూర్యప్రకాష్‌రావు, ముత్యాల సిద్ధూ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ నాయకుల ఆత్మీయ సమావేశం



సీతానగరం, ఫిబ్రవరి 6: వచ్చే ఎన్నికలలో సీపీఐ ఎంఎల్ అభ్యర్థిగా తాను పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పలివెల వీరబాబు తెలిపారు. మంగళవారం చినకొండేపూడిలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాజానగరం నియోజకవర్గంనుంచి పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించారు.

కోరుకొండ డీఎస్పీగా శ్రీనివాస్



కోరుకొండ, ఫిబ్రవరి 6: రాజమహేంద్ర నార్త్ జోన్ పరిధిలోని కోరుకొండ డీఎస్పీగా కె.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. కోరుకొండ డీఎస్పీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించి జిల్లా సూపరింటెండెంట్‌ను కలిసేందుకు రాజమహేంద్రవరం బయల్దేరి వెళ్లారు. గతంలో కోరుకొండ డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించిన కడలి వెంకటేశ్వరరావు కొన్నినెలలు క్రితం బదిలీ కావడం అప్పటి నుంచి డీఎస్పీ పోస్టు ఖాళీగా ఉండటంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం డీఎస్పీ ఖాళీలను భర్తీ చేసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ శ్రీనివాస్‌ను కోరుకొండ సీఐ అడపా నాగ మురళి, ఎస్‌ఐ డి.హేమంత్‌కుమార్, రాజానగ రం సీఐ కాశీవిశ్వనాధం, గోకవరం ఎస్‌ఐ నాగరాజు, సీతానగరం ఎస్‌ఐ రామకృష్ణ, నార్త్‌జోన్ కార్యాలయ సిబ్బంది డీఎస్పీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీరామకృష్ణ పరమహంస ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఎరిజ్ఞేయా నందజీ మహరాజ్‌కు చెక్కు అందజేస్తున్న దృశ్యం

అనపర్తి, ఫిబ్రవరి 6: కోల్‌కత్తాలోని దక్షిణేశ్వర్ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అవతార వరిష్టులు భగవాన్ శ్రీరామకృష్ణ పరమ హంస విశ్వజనీన మందిరానికి అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి రూ.లక్ష విరాళాన్ని అందజేసింది. మంగళవారం రాజమహేం ద్రవరం రామ కృష్ణ మఠంలో సమితి ఉపాధ్యక్షుడు మల్లిడి శ్రీనివాసరెడ్డి(లెఫ్ట్), రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్‌ల చేతుల మీదుగా సమితి ఏర్పాటు చేసిన రూ.1లక్ష చెక్కును మఠం అధ్యక్షుడు పరిజ్ఞేయా నందజీ మహరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులను స్వామీజీ అభినందించారు.

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే

కఠిన చర్యలు

ఎన్నికల విధులపై అధికారులకు దిశా నిర్దేశం చేసిన కమిషనర్



నోడల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ దినేష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: ఎన్నికల సంఘం ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా కఠినచర్యలు తప్పవని రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక శ్రీవెంకటేశ్వరా ఆనం కళాకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగ్ సౌకర్యం గురించి వివరించారు. 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు, 40శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారి ఐచ్ఛికం మేరకు పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయలేని దివ్యాంగులకు, కొవిడ్ బాధితులకు ఇంటి దగ్గరే ఓటువేసే సౌకర్యం కల్పించనున్నదని చెప్పారు. ఇప్పటికే ఆయా అంశాలను పరిగణంలోకి తీసుకుని ఓటర్లను గుర్తించామన్నారు. వారికి 12డి నమూనాలో దరఖాస్తులు చేయిస్తారన్నారు. అలా దరఖాస్తు చేసిన వారు బూత్‌లెవెల్ అధికారులు(బీఎల్‌వో), సెక్టార్ అధికారులు ద్వారా ఓటు వేస్తారన్నారు. దీనికోసం సంచార ఓటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సౌకర్యం పొందాలనుకునే వారు తగిన ఆధారాలు చూపించాలన్నారు. 12డి దరఖాస్తులు ఇవ్వడానికి వారి ఇంటికి వెళ్లినప్పుడు వారు లేకపోతే బీఎల్‌వో, సెక్టార్ అధికారి వివరాలు తెలిసే విధంగా పేపరు అంటించి ఫొటో తీసుకుని భద్రపరుచుకోవాలని ఆదేశించారు. 12డి దరఖాస్తు చేసుకున్నవారు పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసే అవకాశం ఉండదని ఇంటి వద్దే ఓటు వేయాలన్నారు. రాజమహేంద్రవరంలో 6600 మంది హోమ్ ఓటింగ్ సౌకర్యం పొందాల్సి ఉందని గుర్తించినట్టు చెప్పారు. అలాగే సెక్టారు ఆఫీసర్లు అందరూ తమ సెక్టారుకు చెందిన పోలింగ్‌స్టేషన్ చేరే రూట్‌ను పరిశీలించి ఎవరైనా మార్పు చేయాల్సి వుంటే వెంటనే తెలియజేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో కల్పించాల్సిన సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రైవేట్ బిల్డింగ్‌లో వున్న పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సౌకర్యాలు ఉన్నాయో లేదో చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సెక్టారు పోలీస్ అధికారులు, సెక్టారు అధికారులు కలిసి గుర్తించాలని అందుకు ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఏడుఅంశాల ప్రకారం పోలింగ్ కేంద్రాలు వర్గీకరించాలని ఆదేశించారు. ఈనెల 9న ఎన్నికల అధికారులకు శిక్షణ ఇవ్వడానికి నియమించిన మాస్టర్‌ట్రైనర్లు తమకు కేటాయించిన అంశాలపై సవివరమైన నోట్స్ తయారు చేసుకోవాలని బూత్ లెవెల్ అధికారులకు, సూపర్‌వైజర్లు, సెక్టారు అధికారులకు ఆదేశించారు. సమావేశంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, డిప్యూటీ కమిషనరు ఎస్‌వీ రమణ, సెక్రటరీ కేటీ సుధాకర్, తహశీల్దార్ అర్బన్, సెంట్రల్ జోన్ డీఎస్పీ, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, సెక్టారు అధికారులు, సెక్టారు పోలీసు అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్‌లో బీసీలకు రక్షణ చట్టం

మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

రంగంపేట, ఫిబ్రవరి 6: తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన సూపర్‌సిక్స్‌లో ఎస్సీల మాదిరిగానే బీసీలకు కూడా రక్షణచట్టం తీసుకొస్తున్నామని, అనపర్తి నియోజకవర్గంలో బీసీలను, ఎస్సీలను అనేక ఇబ్బందులు పెట్టిన ఘనత వైసీపీ నాయకులకు దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రంగంపేటలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయ న మాట్లాడారు. బిక్కవోలు మండలం ఎస్సీసెల్ అధ్యక్షుడు చెల్లే జోషబాబు ఇంటికి కంచేవేసి వారం రోజులు ఇబ్బందులు పెడితే టీడీపీ తరుపున పోరాటం చేసి కంచె తొలగించాం. ఇళ్లపల్లి గ్రామానికి చెందిన రాఘవను కూడా పోలీసులు, వైసీపీ నాయకులు ఇబ్బందులు పెట్టారు. అదేవిధంగా రంగంపేట మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో పీహెచ్‌సీ దళిత డాక్టర్‌ను జడ్పీటీసీ సభ్యుడు చెయ్యి చేసుకున్నాడు. జి.దొంతమూరులో అంగన్‌వాడీ టీచర్‌ను బాబాయ్ లైంగిక వేధింపులకు గురిచేస్తే ఎమ్మెల్యే కాపాడుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఎవ్వరి మీద కూడా లేనన్ని 185 కేసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టారు. మేము మీలా అకారణంగా అందరిపైనా కేసులు పెట్టం. ఎవరు తప్పు చేసారో, ఎవరు తప్పుకు బాధ్యత వహించారో వారిని మాత్రం వదిలిపెట్టేది లేదన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమం ఇచ్చామో దానిలో ప్రధానంగా బీసీలకు రక్షణం ఏర్పాటు చేస్తాం. దానికి జనసేన అధినేత సంపూర్ణ మద్దతు ఇచ్చారు. జనసేనపార్టీ నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన బృందంతో నియోజకవర్గం తెలుగుదేశంపార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు వెళుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న గ్రాసిం ఇండస్ట్రీస్‌ను సముద్రతీర ప్రాంతానికి పంపిస్తానని గొల్లలమామిడాడ సమావేశంలో సీఎం జగన్ చెప్పారు. కాని ఇక్కడకు వచ్చి గ్రాసింఇండస్ట్రీస్‌ను ప్రారంభించి గ్రాసిం ఇండస్ట్రీస్‌కు రెండవ దశకు కూడా అనుమతి ఇచ్చారు. ఇంతవరకు నియోజకవర్గ ప్రజలు వంచనకు గురయ్యారు. ఇక నుంచి అలా జరగనివ్వం అన్నారు. అనంతరం మండలంలో పాత వీరంపాలెం, రంగంపేట గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో రామకృష్ణారెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరావు సమక్షంలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి నీలపాల త్రిమూర్తులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధానకార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, రాష్ట్ర నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు సుబాన్, రాష్ట్ర శెట్టి బలిజ సాధికార కమిటీ అధ్యక్షుడు కుడిపూడి సత్తిబాబు, మామిడిశెట్టి శ్రీను, వెలుగుబంటి సత్తిబాబు, పూసల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ సభకు టీడీపీ సైకిల్ ర్యాలీ

మండలంలంలోని రంగంపేటలో మంగళవారం తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న జయహో బీసీ సభకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాలవరం గ్రామం నుంచి చేపట్టిన సైకిల్ ర్యాలీకి మండలంలోని టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బాలవరం, జి.దొంతమూరు, ఈలకొలను, ముకుందవరం, రంగంపేట వరకు సుమారు 15 కిలోమీటర్లు మేర సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

జగన్‌తో రాష్ట్రంలో సంక్షోభం

● భవిష్యత్తుకు గ్యారెంటీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, అనుశ్రీ



భవిష్యత్తుకు గ్యారెంటీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, శ్రీనివాస్, అనుశ్రీ సత్యనారాయణ

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: ముఖ్యమంత్రి జగన్ వల్లనే ఆంధ్రప్రదేశ్ సంక్షోభ రాష్ట్రంగా మారిపోయిందని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని అన్నారు. స్థానిక 10వ డివిజన్‌లో మంగళవారం టీడీపీ డివిజన్ నాయకులు వాసిరెడ్డి బాబి ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భవాని, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న క్యాంటిన్‌లు, పండుగ కానుకలు, చంద్రన్నబీమా, పెళ్లి కానుక, ఫీజురీయింబర్స్‌మెంట్, రైతులకు సబ్సిడీ రుణాలు, దళిత, బీసీ, ఎస్టీల సంక్షేమ పథకాలు వందకు పైగా జగన్ రద్దు చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ కల్లబొల్లి మాటలతో మోసం చేసేందుకు వస్తున్నాడన్నారు. ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని ఈ ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపడం ఖాయమన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడించాలన్నా, ప్రజా సంక్షేమం కావాలన్నా చంద్రబాబును సీఎం కావాలని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు పెద్దపీట వేసే పార్టీలకే మద్దతు

● టి.ఎస్.ఎఫ్ నాయకులు



సమావేశంలో ఐక్యత చాటుతున్న నాయకులు

దివాన్‌చెరువు, ఫిబ్రవరి 6: రాబోయే ఎన్నికలలో గిరిజనులకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీలకే ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టి.ఎస్.ఎఫ్) మద్దతు అని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టి.ఎస్.ఎఫ్) జాతీయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కన్వెన్షన్ భవనంలో జరుగుతున్న జాతీయస్థాయి ఆదివాసీల సాంస్కృతిక మహోత్స వాలు మంగళవారం రెండోరోజుకు చేరుకున్నాయి. టి.ఎస్.ఎఫ్. వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లిభాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి.ఎస్.ఎఫ్ జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్పనాయక్, రాష్ట్రఅధ్యక్షుడు ఆర్.చంద్రప్ప, రాష్ట్రకార్యదర్శి విష్ణునాయక్ మాట్లాడుతూ గిరిజన సాంస్కృతిక మహోత్సవం విజయవంత మైందన్నారు. ఇందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాను న్న ఎన్నికలలో గిరిజనుల అభ్యున్నతికి, అభివృద్ధికి పెద్దపీట వేసిన పార్టీలకే టి.ఎస్.ఎఫ్.సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. గిరిజనులకు రాజ్యసభ సీటు ఇవ్వాలని, మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయపార్టీలు తమ ఓటుబ్యాంకు రాజకీయాలకోసం గిరిజన జాబితాలో ఇతర కులాలను చేరుస్తామంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజకుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, రామరాజు, రఘునాధనాయక్, మల్లికార్జుననాయక్, వెంకటేష్, వినోద్‌నాయక్, హరినాయక్, వెంకటరమణ, శివాజీనాయక్ పాల్గొన్నారు.

13న వాహనాల వేలం

కొవ్వూరు, ఫిబ్రవరి 6: కొవ్వూరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో సారా, ఇతర నేరములలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 13న వేలం నిర్వహిస్తున్నట్టు సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. స్టేషన్ ఆవరణలో టీవీఎస్ మోపెడ్, కంట్రీ బోటు (చెక్క పడవ)కు వేలం జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు ఆధార్ జిరాక్స్ ధరావత్తు సొమ్ము రూ.5000 చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునన్నారు.

అనపర్తిలో అభివృద్ధి నిల్...ప్రచారం ఫుల్...

● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

బిక్కవోలు, ఫిబ్రవరి 6: అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి నిల్..ప్రచారం ఫుల్ అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన టీడీపీ శ్రేణులతో కలసి చేతగాని పాలనకు 58 నెలలు నిండడంతో వినూత్నంగా నిరసన తెలుపుతూ ఒక కార్యకర్తతో కేకు కట్ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 58 నెలలు పూర్తయినా కెనాల్‌రోడ్డును వేయించలేకపోయారన్నారు. పక్క నియోజకవర్గాల్లో కొత్త రోడ్లు, మరమ్మతు పనులు ప్రభుత్వ నిధులతో వేస్తుండగా మన నియోజకవర్గంలో ఎందుకు నిధులు తేలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు తేలేక ఈరోడ్డును బ్లాక్ లిస్టులో పెట్టారని ప్రచారం చేయడం ఎంతవరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈయన వెంట టీడీపీ నేతలు మాడా మోహన్, బోను సూర్యకుమార్, సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవానందరెడ్డి, తనుకు శ్రీధర్, రాయుడు రామచంద్రరావు, చెల్లే జోష్‌బాబు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన బత్తుల



మంగళగిరిలో పవన్‌కల్యాణ్‌ను కలిసిన బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, ఫిబ్రవరి 6: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను మంగళవారం మంగళగిరిలో రాజానగరం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా రాజానగరం నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన నాయకులను పవన్‌కల్యాణ్‌కు పరిచయం చేశారు. ఆయన ఆశీస్సులు తీసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధినేత పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ జనసేన పార్టీ అభివృద్ధికి కృషిచేసిన బత్తులను అభినందించి ఆశీర్వదించారు. పవన్‌కల్యాణ్‌ను కలిసిన వారిలో దేవన దుర్గాప్రసాద్, తోట పవన్‌కుమార్, వెంకట్ ఉన్నారు.

కష్టపడి చదివి.. విజేతలు కావాలి: ఆర్జేడీ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జోన్-2 ఆర్జేడీ నాగమణి, దాత కాళ్ల శ్రీను

రంగంపేట, ఫిబ్రవరి 6: అంకితభావంతో కష్టపడి చదివి విజేతలు కావాలని జోన్-2 ఆర్జేడీ జి.నాగమణి ఆకాంక్షించారు. మంగళవారం రంగంపేట మండలం జి.దొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.వి.రమణారావు అధ్యక్షతన జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో 2022-23కుగాను జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 'శ్రీ ఫౌండేషన్'లో దాత కాళ్ల శ్రీను సమకూర్చిన బహుమతుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పందలపాక గ్రామానికి చెందిన మాడెం దినేష్ వీరగణేష్ కుమార్‌కు మెడల్‌ను, హెచ్‌పి లాప్‌టాప్‌ను, ద్వితీయ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాడపల్లి కొవ్వూరు మండలానికి చెందిన గునపరెడ్డి సత్య అనుషదుర్గకు మెడల్‌ను, కంప్యూటర్‌ను, తృతీయ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రకాశరావుపాలెం, నల్లజర్ల మండలానికి చెందిన అచ్యుతనాగవెంకట సత్య సూర్యప్రసాద్‌కు మెడల్‌ను, కంప్యూటర్‌ను, అలాగే జి.దొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెడల్స్, వ్యక్తిత్వ వికాస పుస్తకాలను ఆర్జేడీ జి.నాగమణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ శ్రీ ఫౌండేషన్ పేరుతో రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామం మధ్యతరగతి కుటుంబానికి చెందిన కాళ్ల శ్రీను సామాన్యుడు. ఇతను ప్రైవేటు రంగానికి చెందిన చిరుఉద్యోగి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు. దాత శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నదే ఆయన సంకల్పమన్నారు. జడ్పీటీసీ సభ్యులు పేపకాయల రాంబాబు, రాజమహేంద్రవరం డీవైఈవో నారాయణ, ఎంఈవో పి.మధుసూదనరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయోధ్య, కాశీ యాత్రకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు

● గోకవరం డిపో మేనేజర్ రామన్న

గోకవరం, ఫిబ్రవరి 6 : అయోధ్యలో నెలకొల్పిన శ్రీరామ మందిరం దర్శనంతోపాటు, కాశీ యాత్రచేసే భక్తుల సౌకర్యార్థం గోకవరం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్‌ను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యు.రామన్న తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 12 రోజులపాటు సాగే ఈయాత్రలో అరసవిల్లి, పూరిక్షేత్రం, కోణార్క్, భువనేశ్వరం, జాజిపూర్, గయ, శిరోగయ, బుద్ధగయ, కాశీక్షేత్రం, సీతామాడి, ప్రయోగ, అయోధ్య, నైమీ శారణ్యం, తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చొన్నారు. ఈపుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు టిక్కెట్ ధరను రూ.13,000లుగా నిర్ణయించామన్నారు. 12 రోజులపాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి టిఫిన్ ఆర్టీసీ నిర్వాహకులే ఏర్పాటు చేస్తార న్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం విజ్ఞప్తి చేశారు. వివరాలకోసం 6281070787, 7382910321లో సంప్రదించవచ్చన్నారు.

ఆర్ట్స్ కళాశాల అధ్యాపకురాలికి పీహెచ్‌డీ



పీహెచ్‌డీ పట్టాను వైష్ణవికి ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ రామచంద్రరావు

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర అధ్యాపకురాలు వైష్ణవికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ రసాయనశాస్త్రంలో ఫొటో కటాలిటిక్ స్టడీస్ ఆఫ్ లిథియం బేస్డ్ ఆక్సైడ్ అండ్ సిల్వర్ వెనడియం ఫాస్ఫేట్ అనే అంశంపై ఆచార్య ఎం.విఠల్ పర్యవేక్షణలో డాక్టరేట్ సాధించినట్టు తెలిపారు. వైష్ణవిని పలువురు అభినందించారు.

వన్‌స్టాప్ సెంటర్‌లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6 : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నడుస్తున్న వన్‌స్టాప్ సెంటర్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయడానికి స్థానికంగా ఉండే అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా మహిళా, శిశు సంక్షేమం, సాధికారిత అధికారిణి కే.విజయకుమారి తెలిపారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్టు, కేసు వర్కర్ రెండు పోస్టులు, పారా లీగల్ పర్సనల్/లాయర్ ఒక పోస్టు, పారా మెడికల్ పర్సనల్ ఒక పోస్టు, సైకో సోషల్ కౌన్సెలర్ ఒక పోస్టు, కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన ఆఫీస్ అసిస్టెంట్ ఒక పోస్టు, మల్టీపర్పస్ స్టాఫ్/కుక్ మూడు పోస్టులు, సెక్యూరిటీ గార్డు/నైట్ గార్డు మూడు పోస్టులు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి కల్గిన స్థానిక మహిళా అభ్యర్థులు ఈస్ట్ గోదావరి.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడు చేసుకుని ఈనెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా బొమ్మూరులోని జిల్లా మహిళా, శిశు సంక్షేమం, సాధికారిత అధికారిణి వారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ఈపీఎఫ్-95 పింఛనుదారుల నిరసన దీక్ష

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6: మోరంపూడి సమీపంలోని పీఎఫ్ కార్యాలయం ఎదుట మంగళవారం ఈపీఎఫ్‌వో-95 పింఛనుదారులు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ మోహనరావు మాట్లాడుతూ కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని, భార్యాభర్తలకు వైద్య సదుపాయం కల్పించాలని, డీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు రైల్వేలో రాయితీ ప్రయాణం కల్పించాలని కోరారు. ఈ దీక్షల్లో హార్లిక్స్ ఫ్యాక్టరీ కార్మికులు మాదిరెడ్డి సత్యనారాయణ, ఎస్.వెంకటరావు, ఎస్.సత్యనారాయణ, పి.గంగ, పేపర్ మిల్లు నుంచి శంకరరావు, జీసీసీ నుంచి ఎన్.వీరయ్య, ధర్మారావు, పండుదొర, పెంటన్న పాల్గొన్నారని వారు తెలిపారు. దీక్షలకు సీఐటీయూ జిల్లా కోశాధికారి కేఎస్‌వీ రామచంద్రరావు హాజరై మద్దతు తెలిపారు. జాన్‌బాబు, జీవీ నాగేశ్వరరావు, ఎన్‌వీ ఆనంద్, ఎన్.రామారావు పాల్గొన్నారు.

కడియపు సావరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

కడియం, ఫిబ్రవరి 6: కడియపుసావరంలో సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం డాక్టర్ ఎన్. నాగసాయిమౌర్య ఆధ్వర్యంలో జరిగింది. 464మం ది రోగులకు పరీక్షలు నిర్వహించారు. 61 మం దికి కంటి పరీక్షలు చేశా రు. ఈ శిబిరాన్ని సందర్శించిన డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎం.సనత్ కుమారి డీసీహెచ్ఎస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఇన్‌చార్జి డాక్టర్ ఎన్.నాగసాయిమౌర్య, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎ.వాసవీలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్.మోహనవంశీ, ఆప్తమాలజిస్ట్ జి.సునీత, సిబ్బం ది వైద్యసేవలందించారు. ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్యురాలిగా జిల్లా కలెక్టర్‌నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్న డాక్టర్ ఎల్.మోహనవంశీని వైద్యసిబ్బంది ఘనంగా సత్కరించారు.

'విమర్శలు సహేతుకంగా ఉండాలి'

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: రాజమహేంద్రవరం అభివృద్ధి పనులపై ప్రశ్నించేటప్పుడు విమర్శలు సహేతుకంగా ఉండాలని మాజీ కౌన్సిలర్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్కెళ్ళ బాబురావు అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం మైదానంలో నిర్మాణాలపై టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ఏమైనా లోపాలు, అనుమానాలుంటే వాటి పై సంబంధిత అధికారులను నిలదీయాలన్నారు. ప్రజావినోదం కోసం అక్కడ స్క్రీన్ పెట్టారని చెప్పారు. రాజకీయ నాయకులకు చెక్‌పవర్ ఉండదని గ్రహించాలన్నారు. సమావేశంలో అహ్లూల్లా ఖాన్, గౌస్, గార చంటిబాబు, జొన్నాడ విల్సన్, దుర్గారావు, ఎం.శ్రీనివాస్, అప్పారావు, నాని, నందకిషోర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: కిస్మత్
సూర్యామినీ	: గేమ్ ఆన్
సూర్యాప్యాలస్	: ఫైటర్, హ్యాపీ ఎన్‌డింగ్
స్వామి	: బూట్‌కట్ బాలరాజు
శివజ్యోతి	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
అనుశ్రీ(సాయికృష్ణ)	: హనుమాన్
రాజా	: హనుమాన్
అశోక	:
ఊర్వశి	: నా సామి రంగ
రంభ	: కెప్టెన్ మిల్లర్
మేనక	: ధీర
అప్సర	: గుంటూరు కారం
కుమారి	: అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్
వీఎస్ మహాల్(నామవరం)	: హనుమాన్
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
వెంకటసూర్య(కడియం)	: హనుమాన్
సత్యగౌరి (అనపర్తి)	: హనుమాన్
సూర్యశ్రీ (అనపర్తి)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
రామకృష్ణ(కోరుకొండ)	: హనుమాన్
గీతాసినిమాస్ (సీతానగరం)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
శ్రీనివాస (గోకవరం)	: సైంధవ్
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
లలితామహల్(రంపచోడవరం)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
నవయుగ(చింతూరు)	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్

హౌసింగ్, ఐసీడీఎస్ పీడీల నియామకం

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వ శాఖలో పలువురు అధికారులకు పదోన్నతులు, బదీలు కల్పిస్తూ మంగళవారం జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌సీబీ) డిపార్టుమెంట్ జీవో జారీ చేసింది. ఈ మేరకు జీవో 4 ప్రకారం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ముత్యాల శ్రీనివాస్‌ను జిల్లా హౌసింగ్ పీడీగా, డిప్యూటీ కలెక్టర్‌గా వెయిటింగ్‌లో ఉన్న కె.భవానిని ఐసీడీఎస్ పీడీగాను నియమిస్తూ జీవో విడుదల చేశారు.



కొవ్వూరు ఆర్‌డీవో కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల నినాదాలు

హామీలు సరే.. జీవోలేవి..

మునిసిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన

కొవ్వూరు, ఫిబ్రవరి 6 : మునిసిపల్ పారిశుధ్య కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కొవ్వూరు గౌరవాధ్యక్షుడు ఎం.సుందరబాబు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి మునిసిపల్ కార్మికులు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఇటీవల మునిసిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 16 రోజుల సమ్మెలో భాగంగా జరిగిన చర్చల్లో ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలకు 25 రోజులు గడుస్తున్నా జీవోలు విడుదల చేయకుండా సీఎం జగన్మోహనరెడ్డి కాలయాపన చేస్తున్నారన్నారు. సమ్మె కాలానికి వేతనాలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు సెలవుల్లో పనిచేయాలని నిబంధన పెట్టి మోసగించారన్నారు. హామీలకు సంబంధించి వెంటనే జీవోలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో భూపతి రవీంద్ర, పూజారి వాసు, కళ్యాణి రాజేష్, మీసాల ప్రేమ్, కారింకి దుర్గాప్రసాద్, వడ్డాది శ్యాం, సాయి, అల్లం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


గోపాలపురంలో క్యూరింగ్ అయిన పొగాకును పరిశీలిస్తున్న పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

ఈ ఏడాది ధర బాగు

- అంతర్జాతీయంగా మన పొగాకుకు డిమాండ్
- అర్జెంటీనా, బ్రెజిల్‌లో ఉత్పత్తి తగ్గడమే కారణం
- పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

దేవరపల్లి/గోపాలపురం, ఫిబ్రవరి 6 : అంతర్జాతీయ మార్కెట్‌లో భారతదేశంలో పండించే ఎస్‌ఎల్‌ఎస్ పొగాకుకు డిమాండ్ ఉంటుందని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్ అన్నారు. దేవరపల్లి, గోపాలపురం పొగాకు బోర్డు పరిధిలో ఉన్న మండలంలోని చిన్నాయి గూడెం, గోపాలపురం, వాదాలకుంట, వెదుళ్లకుంట, కోమటికుంట, సంగాయిగూడెం, కృష్ణంపాలెం గ్రామాల్లోని పొగాకు తోటలు, క్యూరింగ్ చేసిన పొగాకును మంగళవారం పరిశీలించి మాట్లాడారు.ఈ ఏడాది వాతావరణం అనుకూలించక పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులుపడ్డారన్నారు. అయినప్పటికి రైతులు విస్తీర్ణం పెంచి పొగాకుతోటలను పెంచారన్నారు. గత ఏడాది ఎంఎల్‌ఎస్ ఏరియాలో 55 మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తి అయ్యిందని తెలిపారు. ఈ ఏడాది 60 నుంచి 62 మిలియన్ల కిలోలు ఉత్పత్తి అవుతుందని అంచనా వేశామన్నారు. పొగాకు ధరలు ఆశాజనకంగా ఉండవచ్చున్నారు. అంతర్జాతీయంగా మనదేశంలో పండించే పొగాకుకు పోటీగా ఉన్న అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పొగాకు ఉత్పత్తులు గణనీయంగా తగ్గడమే కారణమన్నారు. కర్ణాటకలో 96 రోజుల్లో 72 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేశామని తెలిపారు. సరాసరి ధర కిలో రూ.250 పలికిందన్నారు. మరో 15 రోజుల్లో కర్ణాటకలో పొగాకువేలం ప్రక్రియ పూర్తవుతుందన్నారు. మన పొగాకు వేలం కేంద్రాల్లో మార్చి మొదటి వారంలో కొనుగోళ్లు ఆరంభమవుతాయన్నారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పొగాకు బోర్డు ఆర్ఎం ఆదిశేషయ్య, గోపాలపురం పొగాకు బోర్డు రైతు సంఘం అధ్యక్షుడు పిన్నమనేని మధుమోహన్, గోపాలపురం, దేవరపల్లి వేలం నిర్వహణాధికారులు జీఎల్‌కే ప్రసాద్, డీ.శ్యామ్, ఎస్‌జీవోలు హేమస్మిత, శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేను వెళుతున్నాను.. నా వెనుక వారే రావాలి.. వారే కావాలి.. ఇదీ ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల తీరు.. సీఎం జగన్ నాయకులను బదిలీ చేస్తే.. నాయకులు మాత్రం వారు మెచ్చిన, వారికి నచ్చిన అధికారులను తెచ్చుకుంటున్నారు.. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మన అనే అధికారి ఉండాలని పట్టుబడుతున్నారు.. ఆ మేరకు తమకు ఇష్టమైన అధికారులనే పట్టుబట్టి మరీ నియమించుకుంటున్నారు.. సీఎం జగన్ జిల్లాలో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. దాదాపు అన్ని చోట్లా ఇదే పరిస్థితి.. నాయకులు తలచుకుంటే పోస్టింగ్‌లకు కొదువేముంది.. అర్హత ఉన్నా లేకున్నా అలా ఆర్డర్ వేస్తున్నారు.. ఇలా పోస్టింగ్ ఇస్తున్నారు..

మనోడే..



(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ఏ ఆదేశాలనైనా తమకు అనుకూలంగా మార్చుకోవడంలో వైసీపీ పాలకులు సిద్ధహస్తులు. ఎవరికీ అనుమానం రాకుండా కానిచ్చేయడంలో పనిమంతులు. ఎన్నికల సెగ మొదలైపోయింది. ఎన్నికల సంఘం ఆదేశాలతో బదిలీలు జరుగుతున్నాయి. అయితే ఎన్నికల సంఘం ఉద్దేశాన్ని నిర్వీర్యం చేస్తూ వైసీపీ నేతలు ముందుచూపుతో వక్రమార్గాన్ని అనుసరిస్తున్నట్లుగా బది'లీలల' తీరు ఉండడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని సందట్లో సడేమియా చందంగా తమకు అనుకూలంగా ఉండేవారిని కావాల్సిన స్థానాలకు తెచ్చుకుంటున్నారని, 'మనోడే' అనుకున్న వారికి స్థానచలనం కలగకుండా కొమ్ము కాస్తున్నా రనే ఆరోపణలు వినవస్తున్నాయి.ఇప్పటి వరకూ పోలీస్, రెవెన్యూ శాఖల్లో జరిగిన తతంగం వాటికి బలాన్ని చేకూరుస్తోంది. అదే నిజమైతే ప్రజాస్వామ్యాన్ని ఎన్నికలు అపహాస్యం చేసే అవకాశం ఇచ్చి నట్లేనని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు.

నిష్పాక్ష నిర్వహణ ఆశించవచ్చా!

వైసీపీ నేతలు 'ఎలాగైనా' మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలనే ఆలోచనతో ఉన్న విషయం తెలిసిందే. కాచివడపోసిన తర్వాత కూడా ఓటర్ల లిస్టుల్లో అవకతవకలు బయట పడుతుండడం ఆ ఆలోచనలో భాగమే అనే వాదన వినవస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన ఉప ఎన్నికల్లో ఇష్టానుసారం వ్యవహరించడంపై ఎన్నికల సంఘం కన్నెర చేయడం.. ఏకంగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని సస్పెన్షన్ చేయడం తెలిసిందే. కానీ ఓటర్ల లిస్టులో అవకతవకలు జరిగాయంటూ ఆధారాలతో సహా ప్రతిపక్షాలు నెత్తీనోరూ కొట్టుకుంటున్నా బాధ్యులపై మాత్రం ఇప్పటి వరకూ చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. దీనికి తోడు బదిలీల్లో కూడా అదే వంకర తెలివి ప్రదర్శించినట్లు కనిపిస్తోంది. దీంతో తమ ఓట్లు తాము కోరుకున్న వారికే వేయగలమో లేదో అనే సందేహంతో ఓటర్లు ఉన్నారు.

బదిలీల కథా చిత్రమ్

ఎన్నికల నిర్వహణలో ప్రధానంగా రెవెన్యూ, పోలీసులు శాఖలు ముఖ్య భూమిక పోషిస్తాయి. దీంతో తమ వారికి ఇబ్బంది రాకుండా ఆ రెండు శాఖల విషయంలో వైసీపీ నాయకులు 'జాగ్రత్త'లు తీసుకున్నారని తెలుస్తోంది. ఎన్నికల ఖాతా తెరవకుండానే ముందుగానే కొందరు కావాల్సిన వారిని సర్దుబాటు చేసుకున్నారు. మిగతా వారిని ఎన్నికల కోటాలో సర్దేశారు. రాజమహేంద్రవరంలోని ఓ జోన్‌కి వస్తున్న డీఎస్పీ ఇటీవల బదిలీపై ఈ ప్రాంతానికి వచ్చిన అమాత్యుడికి కావాల్సిన వారిగా ఆరోపణలున్నాయి. గతంలో సదరు డీఎస్పీ ఆ అమాత్యుడి ఇలాఖాలో పనిచేయడంతో పాటు ఆయన మాట దాటేవారు కాదట. వైసీపీ నేతలకు గట్టిగా కొమ్ముకాస్తూ ప్రతిపక్షాలపై విరుచుకుపడిన చరిత్రా ఆ డీఎస్పీ సొంతమని చెబుతున్నారు. అందువల్ల తమ వెనుక పెద్ద అధికారి ఉంటే ఓట్లు 'వేయించుకోడానికి' ఢోకా ఉండదనుకున్న సదరు

పోలీస్ శాఖలో రాజకీయ బదిలీలలు

- ఇష్టారాజ్యంగా సాగుతున్నాయ్..
- నా అనుకున్న వాళ్లకే పోస్టింగ్‌లు
- నాయకులను బదిలీ చేసిన జగన్
- అధికారులను బదిలీ చేస్తున్న నేతలు
- తమకు ఇష్టమైన వారికే ఉత్తర్వులు
- ఏరి కోరి తెచ్చుకుంటున్న వైనం
- ఎన్నికల వేల ఇదో విసిత్రం

నేత తాను పోటీలో ఉండబోయే నియోజకవర్గంలోకి వచ్చే పోలీస్ స్టేషన్లకు బాధ్యత వహించే డీఎస్పీని కోరి రప్పించేసుకున్నారనే విమర్శలున్నాయి. మరో డీఎస్పీ అనపర్తి వైసీపీ ఎమ్మెల్యేకు అనుకూలంగా ప్రవర్తిస్తారనే చర్చ నడుస్తోంది. ఇంకో డీఎస్పీకి టీడీపీ అంటే వెగటనే ప్రచారం ఉంది. డ్రైవరును క్రూరంగా చంపేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు జైలు నుంచి బెయిల్‌పై విడుదలైనప్పుడు పెద్ద ఊరేగింపునకు పోలీసులు అడ్డుచెప్పలేదు. ఈ ఘటనను ప్రజలతో పాటు మీడియా కూడా తప్పుబట్టింది.కానీ అక్రమ కేసులో అరెస్టయి బెయిల్‌పై టీడీపీ నేత ఆదిరెడ్డి వాసు విడుదలైనప్పుడు అనుమతులు లేవంటూ ర్యాలీని సదరు డీఎస్పీ శాయశక్తులా అడ్డుకొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశాలనే అడ్డుపెట్టుకొని అలాంటి వారిని కదపలేదు. ఎన్నికల బదిలీలకు ముందే స్థానిక వైసీపీ నేత జాగ్రత్త పడ్డారు. తనకు కావాల్సిన వారిని స్టేషన్లకు అధికారులుగా రప్పించుకొన్నారు. దీనికోసం ముగ్గురు సీఐలను ఒకేసారి సాగనంపేశారు. అతడి మనిషిగా పేరుబడిన సీఐని నెలలోనే మళ్లీ నగరానికి రప్పించుకున్నారు. కొవ్వూరు నుంచి హోంమంత్రి తానేటి వనితను గోపాలపురానికి జగన్ రాజకీయ బదిలీ చేసిన విషయం తెలిసిందే. అక్కడ ఆమెకు అంతగా పట్టు లేదు. దీంతో కొవ్వూరు రూరల్‌లో తన మాట జవదాటని ఓ ఎస్ఐని ద్వారకాతిరుమలకు రప్పించుకున్నారనే ఆరోపణలున్నాయి. ఇద్దరు ఎస్ఐలు, డీఎస్పీ దూరంగా బదిలీ అయినా సదరు ఎస్ఐకి మాత్రం వనిత నియోజకవర్గంలో పోస్టింగ్ వచ్చింది.నిడదవోలు ఎమ్మెల్యే ఎంతచెబితే అంతని అక్కడి సీఐకి అపవాదు ఉంది.ఆ నేపథ్యంలో ఆయన స్థానాన్ని ఎమ్మెల్యే కాపాడారనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది.

పది రోజుల్లోపే ఎన్నికల షెడ్యూల్?

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ రాబోతుంది. ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమైంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె.మాధవీలత ఇప్పటికే అందరినీ అలర్ట్ చేస్తున్నారు. కొత్త జిల్లాల వారీగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ స్థానం ఉంది. ఈఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్‌సభ స్థానం పోలింగ్‌కు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఇప్పటికే సిద్ధం చేశారు. ప్రస్తుతం అవి లాలాచెరువు సమీపంలో కేంద్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గొడౌన్లలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత వీటిని నియోజకవర్గాల వారీ ఆయా ప్రాంతాలకు తరలిస్తారు. పోలింగ్ తర్వాత వీటన్నింటిని ఆదికవి నన్నయ వర్సిటీలో ఏర్పాటు చేసిన రూమ్‌లకు తరలిస్తారు. అక్కడే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ సుమారుగా పూర్తి చేశారు.ఇప్పటికే తుది ఓటర్ల జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నామినేషన్ల పర్వం ముగిసే వరకూ కొత్త ఓటర్లకు ఓటు హక్కు కల్పించనున్నారు. ఇప్పటి వరకూ ఓటర్లను చేర్పించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) కీలక పాత్ర పోషించనున్నారు. ఎన్నికలు ముగిసే వరకూ వారికే అదే ప్రధాన డ్యూటీ. పోలింగ్ తేదీకి ముందు ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్‌లు అందించే బాధ్యత వారిదే. ఇక ఏడు నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను కూడా నియమించారు. వారంతా ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మొదట విడతగా ఎన్ని కల సిబ్బందికి ఈ నెల 25 నుంచి 29 మధ్య శిక్షణ ఇవ్వనున్నట్టు సమాచారం. కింది స్థాయి ఉద్యోగులకు ఏప్రిల్ 3 నుంచి 5లోపు శిక్ష ఉంటుందనే ప్రచారం జరుగుతోంది.ఈ సారి ఎన్నికల విధుల నిర్వహణకు కలెక్టరేట్ కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఉద్యోగుల గ్రూపుల్లో ఈ నెల 16నే షెడ్యూల్ జారీ కావచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలతో పాటు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు సమీపంలో ఉండగా, ప్రభుత్వ ఉద్యోగులకు ఇతర డ్యూటీలు, ప్రజాకర్షక పథకాల అమలు కోసం ఒత్తిడి పెరిగినట్టు సమాచారం.

డీఈవో అబ్రహాం బదిలీ



రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6 : ఎన్నికల సంఘం నిర్దేశాల ప్రకారం జరిగిన బదిలీల్లో తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహాం ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విజయనగరం జిల్లాకు చెందిన ఉప విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తూర్పుగోదావరి జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీఈవోగా అబ్రహాం సుమారు 6 సంవత్సరాల పాటు చేశారు. విభజిత జిల్లాలో రెండేళ్ల పాటు పనిచేశారు. ఆయన హయాంలో పదో తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఒక ఏడాది 98.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది.


పాస్ పుస్తకాలు పరిశీలిస్తున్న పోస్టల్ అధికారులు

తెలికచర్ల పోస్టాఫీస్‌లో స్వాహా

సెలవుపై వెళ్లిన బీపీఎం కన్యాకుమారి..

ఖాతాదారుల ఆందోళన.. తూతూమంత్రంగా విచారణ


నల్లజర్ల,ఫిబ్రవరి 6 : పోస్టాఫీసుల్లో వరుస ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.. స్వాహా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. అయినా చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. నల్లజర్ల మండలం చీపురుగూడెం పోస్టు ఆఫీసులో రూ.15 లక్షలు ప్రజల సొమ్ములు స్వాహా చేసిన పోస్టు మాస్టారు(బీపీఎం)ఇందిర సంఘటన మరువక ముందే తెలికిచర్లలో మరో ఘటన చోటు చేసుకుంది.నల్లజర్ల మండలం తెలికిచర్ల పోస్టాఫీస్‌లో ప్రజలు దాచుకున్న సొమ్ములు స్వాహా చేసినట్టు ఖాతాదారులకు అనుమానం రావడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గత రెండు రోజులుగా తెలికిచర్ల పోస్టాఫీస్‌లో తనిఖీలు జరుగుతున్నాయి. నిడదవోల మేల్ వాచర్ సత్యనారాయణ,మరో సహాయకుడు కలిసి మంగళవారం ఖాతాదారుల పాస్‌పుస్తకాలు తనిఖీ చేశారు.ఇప్పటి వరకు పోస్టు మాస్టర్(బీపీఎం)కన్యా కుమారి ఇంట్లో ఉన్న పోస్టు కార్యాలయాన్ని మరొక చోటికి మార్చారు. బీపీఎం సెలవుపై వెళ్లిపోవడంపై ఖాతాదారులు మరింత ఆందోళన చెందుతున్నారు.తాము దాచుకున్న సొమ్ములు ఎంత వరకు ఖాతాలో ఉన్నాయో పరిశీలించాలని పోస్టాఫీస్‌కు క్యూ కడుతున్నారు. ప్రజల సొమ్ములు లక్షల్లో స్వాహా జరిగితే మేల్ వాచర్ల స్థాయి అధికారులతో విచారణ చేయించడంపై ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చీపురుగూడెం పోస్టాఫీస్‌లో రూ.15 లక్షలు స్వాహా జరిగితే కింది స్థాయి అధికారులు తనిఖీ చేయడం ద్వారా కేవలం రూ.30 వేలు మాత్రమే ఖాతాలో జమ కాలేదని రిపోర్టు ఇచ్చారు. దీంతో ఆ ఉద్యోగి కేసు నుంచి ఇబ్బంది లేకుండా బయటపడిపోయాడు. ప్రజలు మాత్రం మోసపోయారు.దీంతో ప్రజలకు పోస్టల్ విచారణపై నమ్మకంపోయింది.

హీమోఫీలియా ఇంజక్షన్ రూ.13 లక్షలు

రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో బాధితుడికి ఇంజక్షన్

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6 : రక్తం గడ్డకట్టని స్థితిలో ప్రాణాపాయ హీమోఫీలియాతో బాధపడుతున్న రెహాన్(16)కి రాజమహేంద్రవరం జీజీహెచ్ వైద్యులు అత్యంత ఖరీదైన 'ఎమిసుజుమాబ్' అనే ఇంజక్షన్ తొలిడోసు వేశారు. జీజీజీహెచ్‌లో మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీసూర్యప్రభ పర్యవేక్షణలో మంగళవారం వైద్యులు,నర్సింగ్ సిబ్బంది స్విట్జర్లాండ్ నుంచి తెప్పించిన అరుదైన ఇంజక్షన్ ఇచ్చారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో చిరుద్యోగి అయిన భాను,నరసింహరావు దంపతుల కుమారుడైన పదహారేళ్ల రెహాన్ జన్యుపరంగా తలెత్తిన రక్తం గడ్డకట్టని స్థితి వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో గతేడాది సెప్టెంబరు 16న జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో సీఎం జగన్‌ను రెహాన్ తల్లిదండ్రులు కలిసి తమ ఆవేదన చెప్పుకున్నారు. సీఎం సహాయనిధి నుంచి రూ.13 లక్షలు మంజూరుకు ఆదేశాలలివ్వడంతో కలెక్టర్ మాదవీలత ప్రభుత్వ ఆసుపత్రికి ఇంజక్షన్లు చేరేలా చర్యలు తీసుకున్నారు. నాలుగు వారాలపాటు ఎనిమిది డోసుల్లో వైద్యం అందిస్తామని పేర్కొన్నారు.

చనిపోయినా..బతికే!



దేవరపల్లి మండలం కురుకూరు తుది ఓటరు జాబితాలో ప్రచురితమైన 10 మంది చనిపోయిన వారి ఓట్లు

- గ్రామగ్రామాన మృతుల ఓట్లు
- అవాక్కవుతున్న కుటుంబీకులు
- తప్పులతడకగా తుది జాబితా
- పరిశీలనపై అనుమానాలు
- తొలగించాలని డిమాండ్
- ఓటర్ల జాబితాలో సిత్ర విసిత్రాలు

గోపాలపురం, ఫిబ్రవరి 6 : ఓటర్ల జాబితాలు చూసి జనం ఆశ్చర్యపోతున్నారు.. అవాక్కయి పోతున్నారు.ఎందుకంటే చాలా చోట్ల ఎప్పుడో చనిపోయిన ఓటర్లే ఎక్కువగా దర్శనమిస్తున్నారు. అయినా మార్పులపై అధికారులేం ప్రకటన చేయడం లేదు. కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలని హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో బీఎల్‌వోల పని తీరులో మార్పు రాలేదనడానికి ఓటర్ల జాబితాలు తప్పుల తడకగా ఉండడమే నిదర్శనం. వాదాలకుంట 26 పోలింగ్ కేంద్రంలో గత కొన్నేళ్ల కిందట గ్రామాన్ని విడిచి వెళ్లిన వీవీఎస్ఎస్ దత్తు యారమిల్లి ఓటు నేటికి ఓటర్ల జాబితాలో తొల గించడం కానీ ఆ ఓటును ఓటర్ల జాబితా నుంచి బదిలీ చేయడం కానీ జరగలేదు. కరిచర్ల గూడెం 23వ బూత్‌లో చిరిచోళ్ళ వెంకటలింగంతో పాటు మరో 23 మంది ఓటర్లు కొన్ని నెలల కిందట మృతిచెందారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాలు నిర్వహించ డంతో పాటు మార్పులు, చేర్పులు సవరణల్లో ఓటు నమోదు,మృతిచెందిన వారి పేర్లు తొలగించేం దుకు ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాలు నిర్వహించినప్పటికిక్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు లో మాత్రం మార్పు రాలేదు.దీంతో 23 పోలింగ్ బూత్‌లో మృతి చెందిన వారి సంఖ్య 24, తమ పోటోలు తామే గుర్తించలేని ఓట్లు 8 ఉన్నాయి.

కురుకూరులో 10 ఓట్లు..

దేవరపల్లి, ఫిబ్రవరి 6 : దేవరపల్లి మండలం కురుకూరులో 1200 ఓట్లు ఉండగా సగం జాబితా పరిశీలించేటప్పటికే 10 మంది మృతుల ఓట్లు తొలగించలేదు. చిన్న గ్రామమైన కురు కూరులో బీఎల్‌వో,వీఆర్వోలు ఓట్ల తొలగింపులో నిర్లక్ష్యవైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మండలంలోని అన్ని గ్రా మాల్లో తప్పుల తడకలుగా ఓటర్ల జాబితా దర్శన మిస్తున్నాయి. కురుకూరు గ్రామంలో సూర్యచం ద్రం ఆలపాటి, కృష్ణారావు కొయ్యలమూడి, రాజా రావు బేతిన, అన్నపూర్ణ కొయ్యలమూడి, రామకృష్ణ కొయ్యలమూడి,వెంకటరత్నం బేతిన, లక్ష్మీకాంతం మల్లెల, శ్రీరామకృష్ణారావు బేతిన, సక్కుబాయి నల్లూరి, సీతారత్నం ముక్కాముల చాలా కాలం కిందట చనిపోయారు. ప్రస్తుతం ఆ పది మంది ఆత్మలకు ఓట్లు ఉన్నాయి. అధికారులు వెంటనే మృతుల ఓట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నారనే దానికి ఈ రెండు ఓట్లే నిదర్శనం.. గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన వీవీఎస్ఎస్.దత్తు యారమిల్లి, కరిచర్లగూడేనికి చెందిన వెంకటలింగం చిరిచోళ్ల చాలా కాలం కిందట మృతిచెందారు. అయితే ప్రస్తుతం వీరిద్దరి ఓట్లు ఇలా జాబితాలో దర్శనమివ్వడంతో కుటుంబీకులు అవాక్కయ్యారు..

ఎవరి కోసం.. సంతకం!


120 ఇళ్ల పట్టాలపై తహశీల్దార్ పాత తేదీలతో సంతకాలు చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

- బిక్కవోలులో రెవె..న్యూ రూల్
- బదిలీపై వెళ్లిన తహశీల్దార్ సండే రాక
- 120 ఇళ్ల పట్టాలపై సంతకాలు?
- పాత తేదీలో చేయడంపై అనుమానాలు
- స్థలాలు అమ్ముకున్నారని ఆరోపణలు
- కలెక్టర్‌కు రామకృష్ణారెడ్డి ఫిర్యాదు

అనపర్తి, ఫిబ్రవరి 6 : ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో అధికార పార్టీ ఆగడాలు మరింత పెచ్చుమీరుతున్నాయి. జగనన్న కాలనీలో నాడు దారి మార్గాల కోసం వదిలిపెట్టిన భూమినీ నేడు వదలకుండా ఇళ్ల పట్టాల పంపిణీకి ప్రయత్నాలు చేస్తున్నారు. బదిలీపై వెళ్లిన అధికారిని పిలిచి మరీ పాత తేదీల్లో సంతకాలు చేయించి పట్టాల పంపిణీకి రంగం సిద్దం చేస్తున్నారు.. ఇంత చేస్తున్నదీ అర్హులైన లబ్ధిదారుల కోసం కాకుండా పైసల కోసమేనని గ్రామంలో ప్రచారం సాగుతోంది.. ఇదంతా మండల కేంద్రమైన బిక్కవోలులో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సీన్.. బిక్కవోలు గ్రామంలో జగనన్న కాలనీకి రెండు చోట్ల స్థలాలను సేకరించారు. లేఅవుట్ 1 కోసం 18.19 ఎకరాల భూమిని సేకరించి 730 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. లేఅవుట్ 2కోసం 9.45 ఎకరాల భూమిని సేకరించి 284 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ రెండు లేఅవుట్ల వద్ద పక్కనే ఉన్న రైతులకు దారి మార్గం ఇవ్వకుండా పూర్తి స్థలాలుగా విభజించారని రైతులు అడ్డుకోవడంతో అక్కడ ఇవ్వవలసిన 120 పట్టాలను పెండింగ్‌లో ఉంచారు. నాటి నుంచి నేటి వరకు ఆ పట్టాల జోలికి పోలేదు. అయితే గత కొద్ది రోజులుగా ఆ పట్టాలను పంపిణీ చేసేందుకు వైసీపీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. చివరకు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసుకునే సమయానికి అధికారులకు ఎన్నికల బదిలీలు రావడంతో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ పోసిబాబు గత నెల 30న బదిలీపై వెళ్లిపోయారు. జాబితా సిద్ధం చేసుకున్న వైసీపీ నేతలకు తహశీల్దార్ సంతకాలతో పనిపడడంతో ఈ నెల 4న ఆదివారం మధ్యాహ్నం రప్పించి సచివాలయ కార్యాలయంలో 120 ఇళ్ల పట్టాలపై సంతకాలు చేయించారు. అయితే ఈ పట్టాలను నాయకులు రూ.1.50 లక్షల నుంచి రూ.2లక్షల వరకు విక్రయించారని ప్రచారం జరగడంతో విషయం పెద్దదైంది. మండల టీడీపీ నాయకులు విషయాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి వివరించడంతో ఆయన సోమవారం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారులను నిలదీశారు. దీనిపై తనకేమీ తెలియదని డిప్యూటీ తహశీల్దార్ చెప్పడంతో సంతకాల సమయంలో అక్కడే ఉన్న వీఆర్‌వో అశోక్‌ను పిలిపించి ప్రశ్నించారు. దీంతో ఆయన తహశీల్దార్ ఆదివారం వచ్చి 120పట్టాలపై సంతకాలు పెట్టి వెళ్లిన మాట వాస్తవమేనని చెప్పారు. ఏ తేదీలతో సంతకాలు చేశారని ప్రశ్నించగా పాత తేదీలతో సంతకాలు చేశారని చెప్పారు. దీనిపై రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారులు వైసీపీ నేతలతో కలిసి పాత తేదీలతో సంతకాలు చేయాల్సి అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. దీనిపై మంగళవారం రాజమహేంద్రవరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాదవీలతకు ఫిర్యాదు చేశారు. విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

సంతకాలు ఇప్పుడు చేసినవి కాదు..

గత నెల 30న విధుల నుంచి రిలీవ్ అయిన మాట వాస్తవమే.. ఆదివారం బిక్కవోలు వచ్చిన మాట వాస్తవమే.. అయితే పాత తేదీలతో సం తకాలు చేసినట్టు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అవి ఎప్పుడో సంతకాలు చేసినవి ఇప్పుడు చేయలేదన్నారు. బదిలీపై వెళితే బిక్కవోలు రాకూడదా అని ప్రశ్నించడం కొసమెరుపు..

- పోసిబాబు, బిక్కవోలు నుంచి బదిలీ అయినా తహశీల్దార్

గోపాలపురం ఎంపీడీవోగా రమేష్



గోపాలపురం, ఫిబ్రవరి 6: గోపాలపురం ఎంపీడీవోగా కె.రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎన్నికల బదిలీల్లో భాగంగా సీతానగరం ఎంపీడీవోగా పనిచేసి గోపాలపురం బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రమేష్‌కు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన ఆర్.శ్రీదేవి మండపేట ఎంపీడీవోగా బదిలీ అయ్యారు.

పెరవలి ఎస్ఐగా మూర్తి



పెరవలి, ఫిబ్రవరి 6: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పెరవలి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఏజీఎస్ మూర్తి అన్నారు. మండలంలో ఎక్కడ అసాంఘీక కార్యక్రమాలు జరిగినా సమాచారమివ్వాలన్నారు.

తహశీల్దార్‌గా సుధ



మండలంలో రెవెన్యూ భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని పెరవలి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన దాసరి సుధ అన్నారు. ఆమె ఏలూరు జిల్లా దెందులూరు మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

కొవ్వూరు తహశీల్దార్‌గా మస్తాన్



కొవ్వూరు, ఫిబ్రవరి 6: కొవ్వూరు తహశీల్దార్‌గా కె.మస్తాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న మస్తాన్ ఎన్నికల బదిలీల్లో భాగంగా కొవ్వూరు వచ్చారు. ఆయనకు కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ బి.నాగరాజు నాయక్ అనపర్తికి బదిలీపై వెళ్లారు.

నిడదవోలు ఎంపీడీవోగా ఝాన్సీ



నిడదవోలు, ఫిబ్రవరి 6: నిడదవోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జేఏ ఝాన్సీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆమె బిక్కవోలు మండల పరిషత్ నుంచి నిడదవోలు వచ్చారు. ఝాన్సీకి కార్యాలయ సిబ్బంది బోకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

కుష్టువ్యాధి నివారణా పక్షోత్సవాలు

చాగల్లు, ఫిబ్రవరి 6: మండలంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని బ్రాహ్మణగూడెం పీహెచ్‌సీలో జరిగిన కార్యక్రమంలో వ్యాధి లక్షణాలను, ముందుగా గుర్తించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఈఎంహెచ్‌వో ఆఫీసు పీఎంవో కె.వీరలక్ష్మి, డాక్టర్ నిశిత, పీఆర్ఎల్ దేవి, జె.వీర్రాజు, రామచంద్రరావు, పద్మ, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి

రెండో రోజు కొనసాగిన జనసేన నాయకుల దీక్ష



నిడదవోలులో దీక్ష నిర్వహిస్తున్న జనసేన నాయకులు, కార్యకర్తలు

నిడదవోలు, ఫిబ్రవరి 6: టిడ్కో ఇళ్లను ప్రభుత్వం లబ్ధిదారులకు అందించాలని జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు రంగా రమేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరవధిక దీక్ష మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు మంజూరైన లబ్ధిదారులు అప్పులు తెచ్చి ప్రభుత్వానికి చెల్లించారని, టిడ్కో గృహాలు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక పేదలు నలిగిపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించకుండా వేధిస్తోందన్నారు. కార్యక్రమంలో గంటా శివ, నరేష్, సూర్యకాంతం, స్వాతి, చెన్నాపరపు రాజా, బాలు, బైపే రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి సౌండ్ సిస్టమ్ వితరణ

నిడదవోలు, ఫిబ్రవరి 6: మండలంలోని తాడిమళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల 1964వ బ్యాచ్ విద్యార్థి పసుపులేటి పోతురాజు మంగళవారం సదరు పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణశాస్త్రి, పెనుగొండ సుబ్బారాయుడు, పొన్నా వ్యాసమూర్తి, పెనుగొండ సత్యనారాయణ, కాపకాయల సూర్యనారాయణ పాల్గొన్నారు.

నిడదవోలులో మున్సిపల్ కమిషనర్ పర్యటన



నిడదవోలులో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

నిడదవోలు, ఫిబ్రవరి 6: నిడదవోలు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కోనా శ్రీనివాస్ మంగళవారం పట్టణంలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డు, ఓవర్ హెడ్ ట్యాంక్‌తో పాటు పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి సిబ్బందితో సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీని మించి అమ్మితే చర్యలు తప్పవు

జిల్లా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ సాయిరామ్



రామన్నపాలెం హైస్కూల్లో సదస్సులో మాట్లాడుతున్న సాయిరామ్

దేవరపల్లి, ఫిబ్రవరి 6: నిత్యావసర వస్తువుల తూకంలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ బీఎస్‌వీ సాయిరామ్ అన్నారు. మండలంలోని రామన్నపాలెం జడ్పీ హైస్కూల్లో లీగల్ మెట్రాలజీ శాఖ(తూనికలు, కొలతలు) మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కొనుగోలుదారులు మోసపోకుండా తమ శాఖ ద్వారా సంత మార్కెట్లు, షాపింగ్‌మాల్స్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వ్యాపారులు ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువ అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్యాకింగ్ వస్తువులపై ఉత్పత్తిదారుని చిరునామా, అమ్మకపు వెల, మ్యానిఫ్యాక్చరింగ్ డేటు, తప్పనిసరిగా ఉండాలని, వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు వాటిని పరిశీలించాలన్నారు. లీగల్ మెట్రాలజీ కొవ్వూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ జీవీ ప్రసాద్ మాట్లాడుతూ దేవరపల్లి సంతమార్కెట్‌లో కాటాలను తనిఖీ చేశామని, అలాగే వినియోగదారులు కొనుగోలు చేసిన వాటిని తూకం వేసి పరిశీలించామన్నారు. తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమకుమారి, విష్ణుభట్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు


ఉండ్రాజవరం, జనవరి 6: నులిపురుగుల నివారణకు ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ ఉషాదేవి చెప్పారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 9న జాతీయ నులిపురుగు నివారణ దినం సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులందరితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని డాక్టర్ ప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఎం సుబ్రహ్మణ్యం, సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

13న వాహనాల వేలం

కొవ్వూరు, ఫిబ్రవరి 6: కొవ్వూరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో సారా, ఇతర నేరములలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 13న వేలం నిర్వహిస్తున్నట్టు సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. స్టేషన్ ఆవరణలో టీవీఎస్ మోపెడ్, కంట్రీ బోటు (చెక్క పడవ)కు వేలం జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు ఆధార్ జిరాక్స్, ధరావత్తు సొమ్ము రూ.5000 చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునన్నారు. వేలంలో వాహనం దక్కించుకున్న వారు 18శాతం జీఎస్టీ చెల్లించాలని సీఐ తెలిపారు.

ఎన్నికల్లో హోం ఓటింగ్ సౌకర్యం

- వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేసే సౌలభ్యం
- అటువంటి వారికి 12డి నమూనాలో దరఖాస్తులు
- రాజమహేంద్రవరంలో 6,600 మంది ఓటర్లు
- నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్



నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ దినేష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: ఎన్నికల సంఘం ఆదేశాలకు వ్యతిరేకంగా ఎవ్వరు ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక శ్రీవెంకటేశ్వరా ఆనం కళాకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగు సౌకర్యం గురించి వివరించారు. 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు, 40శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారి ఇచ్ఛికం మేరకు పోలింగు బూత్‌కు వెళ్లి ఓటు వేయలేని దివ్యాంగులకు, కొవిడ్ బాధితులకు ఇంటి దగ్గరే ఓటు వేసే సౌకర్యం కల్పించనున్నదని చెప్పారు. ఇప్పటికే ఆయా అంశాలను పరిగణంలోకి తీసుకుని ఓటర్లను గుర్తించామన్నారు. వారికి 12డి నమూనాలో దరఖాస్తులు చేయిస్తారన్నారు. అలా దరఖాస్తు చేసిన వారు బూత్‌లెవెల్ అధికారులు(బీఎల్‌వో), సెక్టార్ అధికారులు ద్వారా ఓటు వేస్తారన్నారు. దీని కోసం సంచార ఓటింగు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సౌకర్యం పొందాలనుకునే వారు తగిన ఆధారాలు చూపించాలన్నారు. 12డి దరఖాస్తులు ఇవ్వడానికి వారి ఇంటికి వెళ్లినపుడు వారి లేకపోతే బీఎల్‌వో, సెక్టార్ అధికారి వివరాలు తెలిసే విధంగా పేపరు అంటించి ఫొటో తీసుకుని భద్రపరుచుకోవాలని ఆదేశించారు. 12డి దరఖాస్తు చేసుకున్నవారు పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసే అవకాశం వుండదని ఇంటి వద్దే ఓటు వేయాలన్నారు. రాజమహేంద్రవరంలో 6600 మంది హోమ్ ఓటింగు సౌకర్యం పొందవలసి ఉందని గుర్తించినట్టు చెప్పారు. అలాగే సెక్టారు ఆఫీసర్లు అందరు తమ సెక్టారుకు చెందిన పోలింగ్‌స్టేషన్ చేరే రూట్‌ను పరిశీలించి ఎవరైనా మార్పు చేయాల్సి వుంటే వెంటనే తెలియజేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో కల్పించవలసిన సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రైవేట్ బిల్డింగ్‌లో వున్న పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సౌకర్యాలు ఉన్నాయో లేదో చూడాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సెక్టారు పోలీస్ అధికారులు, సెక్టారు అధికారులు కలిసి గుర్తించాలని అందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. 7అంశాల ప్రకారం పోలింగ్‌కేంద్రాలు వర్గీకరించాలని ఆదేశించారు. ఈనెల 9న ఎన్నికల అధికారులకు శిక్షణ ఇవ్వడానికి నియమించిన మాస్టర్ ట్రైనర్లు తమకు కేటాయించిన అంశాలపై సవివరమైన నోట్స్ తయారు చేసుకోవాలని బూత్ లెవెల్ అధికారులకు, సూపర్‌వైజర్లు, సెక్టరు అధికారులకు ఆదేశించారు. సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, డిప్యూటీ కమిషనరు ఎస్‌వీ రమణ, సెక్రటరీ కేటీ సుధాకర్, తహశీల్దార్ అర్బన్, సెంట్రల్ జోన్ డీఎస్పీ, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, సెక్టారు అధికారులు, సెక్టారు పోలీసు అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

9న కొవ్వూరులో పీసీసీ అధ్యక్షురాలు షర్మిళారెడ్డి యాత్ర

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పద్మశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న సుంకర పద్మశ్రీ

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 6: పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి ఈనెల 7నుంచి రాష్ట్రంలో యాత్ర చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 7న బాపట్ల నుంచి యాత్ర ప్రారంభిస్తారని, ఈ యాత్ర ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో రూరల్ ప్రాంతాల మీదుగా సాగుతుందన్నారు. 8న సాయంత్రం ఏలూరు జిల్లా దెందులూరుకు చేరుకుని రోడ్ షో చేస్తారని అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. 9న ఉదయం కొవ్వూరు చేరుకుని అక్కడ రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. బడుగు బలహీనవర్గాల సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. అనంతరం రోడ్డు షో చేసుకుంటూ అదే రోజు సాయంత్రం కాకినాడ జిల్లా తునిలో రోడ్‌షో నిర్వహించి అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఈ యాత్రలో షర్మిళారెడ్డి వెంట సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, పల్లంరాజు, రుద్రరాజు, కేవీపీ రామచంద్రరావు తదితర ముఖ్యనేతలు ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షర్మిళారెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు కావడం తట్టులేక ఓటమి భయంతో గజదొంగలు ఏ1 జగన్, ఏ2 విజయసాయిరెడ్డిల దొంగల ముఠా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పద్మశ్రీ మండిపడ్డారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు, 25 ఎంపీ స్థానాల్లోను కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని పద్మశ్రీ స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, పీసీసీ ప్రధాన కార్యదర్శులు బోడా వెంకట్, ముళ్ళ మాధవ్, పెదిరెడ్డి సుబ్బారావు, తాళ్ళూరి విజయకుమార్, నాయకులు చిన్నం మురళీకృష్ణ, వైఏ వడయార్, గడ్డం సాయిబాబా, మహమ్మద్ అమర్జహ బేగం, మార్టిన్ లూథర్, పీసీసీ సభ్యులు, ఏఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ నిర్బంధాలతో పోరాటాలను అడ్డుకోలేరు

- సర్పంచ్‌ల సంఘం ఉమ్మడి పశ్చిమ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు



నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో లక్ష్మణరావు, ఇతర సర్పంచ్‌లు

కొవ్వూరు, ఫిబ్రవరి 6: అక్రమ నిర్బంధాలతో పోరాటాలను అడ్డుకోలేరని సర్పంచ్‌ల సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు పాలడుగుల లక్ష్మణరావు అన్నారు. మంగళవారం సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోరుతూ చలో అసెంబ్లీ ముట్టడికి వచ్చిన సర్పంచ్‌ల సంఘం నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్టుచేసి గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గంలోని గుంటూరు రూరల్ మండలం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ సర్పంచ్‌ల 16 డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని 12918 పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు రూ.8,629 కోట్లు దారి మళ్లించిందన్నారు. దారి మళ్లించిన నిధులను సర్పంచ్‌ల ఖాతాల్లో జమచేయాలని, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌ల ఆధీనంలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ నిధులు చట్ట ప్రకారం పంచాయతీలకు ఇచ్చి సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఖర్చు చేయించాలన్నారు. పంచాయతీలకు ఉచిత విద్యుత్ అందించాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు రూ.15,000, ఎంపీపీ, జడ్పీటీసీలకు రూ.30,000 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమంగా నిర్బంధించిన సర్పంచ్‌లను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో తుంపల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిధులను దారి మళ్లించిన ప్రభుత్వం : కరుటూరి నరేంద్రబాబు



ఉండ్రాజవరం: తాడిపర్రులో మాట్లాడుతున్న నరేంద్రబాబు

ఉండ్రాజవరం, ఫిబ్రవరి 6: ప్రభుత్వం పంచాయతీలకు జమ కావలసిన నిధులను దారిమళ్లించి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని సర్పంచ్‌ల సంఘ రాష్ట్ర కార్యదర్శి, తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు ఆవేదన వెలిబుచ్చారు. మంగళవారం తాడిపర్రు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు చెప్పుకుందామని చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తుంటే గృహనిర్బంధం చేయడం దారుణమన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నుకైనప్పటి నుంచి ప్రజల సమస్యలు పరిష్కరించలేకపోతున్నామన్నారు. కనీస సదుపాయాలైన తాగునీరు, వీధిలైట్లు నిర్వహణ, పారిశుధ్యం వంటి ఏర్పాట్లు చేయలేకపోతున్నట్టు చెప్పారు. ప్రభుత్వానికి 16 సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడానికి ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టామన్నారు. తమ సమస్యలు చెప్పుకునే హక్కు లేకుండా గృహనిర్బంధం చేశారని నరేంద్రబాబు అన్నారు. కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అంటే సర్పంచ్‌లను గృహనిర్బంధం చేయడమేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మెండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరం వెలవెల



అన్నదేవరపేటలో పేషెంట్లు లేక ఖాళీగా ఉన్న ఆరోగ్య సురక్ష శిబిరం

తాళ్ళపూడి, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆదరణకు నోచుకోవడం లేదు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో మంగళవారం రెండో సారి ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్షా కార్యక్రమానికి గ్రామస్తులు ఎవరూ రాకపోవడంతో వెలవెలబోయింది. దీంతో ఈ కార్యక్రమం ప్రచారానికే తప్ప ప్రయోజనం లేదని పలువురు భావిస్తున్నారు.

కొట్లాట కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

మరొకరికి రూ.10 వేల జరిమానా

నిడదవోలు, ఫిబ్రవరి 6: కొట్లాట కేసులో ఇద్దరు వ్యక్తులకు రెండేళ్ళ జైలు శిక్ష, మరో వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధిస్తూ నిడదవోలు జూనియర్ సివిల్ జడ్జి జి.రామకృష్ణ తీర్పు ఇచ్చినట్టు సమిశ్రగూడెం ఎస్ఐ ఎస్ఎన్‌వీ రమేష్ మంగళవారం తెలిపారు. నిడదవోలు మండలం కోరుమామిడిలో 2021 అక్టోబర్ 24న ప్రత్తిపాటి అన్నమ్మను అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అసభ్య పదజాలంతో దూషించి కొట్టి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు సుబ్రహ్మణ్యం, గెల్లి శివప్రసాద్‌లకు రెండేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా, మరో వ్యక్తి అయిన పసలపూడి రమేష్‌కు రూ.10 వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారని ఎస్ఐ తెలిపారు

వన్‌స్టాప్ సెంటర్‌లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 6 : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నడుస్తున్న వన్‌స్టాప్ సెంటర్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేయడానికి స్థానికంగా ఉండే అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా మహిళా, శిశు సంక్షేమం, సాధికారిత అధికారిణి కే.విజయకుమారి తెలిపారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్టు, కేసు వర్కర్ రెండు పోస్టులు, పారాలీగల్ పర్సనల్/లాయర్ ఒక పోస్టు, పారా మెడికల్ పర్సనల్ ఒక పోస్టు, సైకో సోషల్ కౌన్సెలర్ ఒక పోస్టు, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన ఆఫీస్ అసిస్టెంట్ ఒక పోస్టు, మల్టీపర్పస్ స్టాఫ్/కుక్ మూడు పోస్టులు, సెక్యూరిటీ గార్డు/నైట్ గార్డు మూడు పోస్టులు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన స్థానిక మహిళా అభ్యర్థులు ఈస్ట్ గోదావరి.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడు చేసుకుని ఈనెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా బొమ్మూరులోని జిల్లా మహిళా, శిశు సంక్షేమం, సాధికారిత అధికారిణి వారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

వెల్‌నెస్ సెంటర్ రికార్డుల తనిఖీ

ఉండ్రాజవరం, ఫిబ్రవరి 6: ఉండ్రాజవరంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను మంగళవారం జిల్లా వైద్య శాఖ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. గర్భిణులకు సంబంధించి ఎమ్‌సీపీ కార్డులను, పిల్లల టీకాల నమోదు రిజిస్టర్‌లను, 19 ఏళ్ల వయస్సు వారికి చేసే హెచ్‌బీ పరీక్షల రిజిస్టర్లను తనిఖీ చేశారు. పాత, కొత్త రికార్డులను సరిచూశారు. తనిఖీల్లో జిల్లా గణాంక అధికారి జి.భాస్కర్, డీపీఎమ్ఎస్‌వో వసంతలక్ష్మి, డేటామేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

దున్నా దుర్గారావు ఎన్నికపై హర్షం



దుర్గారావుని సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ సభ్యులు

తాళ్ళపూడి, ఫిబ్రవరి 6: ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మండలానికి చెందిన దున్నా దుర్గారావు రెండో సారి ఎన్నిక కావడం పట్ల తాళ్లపూడి మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. దీంతో దుర్గారావుకు మంగళవారం పైడిమెట్ట ప్రాథమిక పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, వారి హక్కులపై రాజీ లేని పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రఘువీర్ శాస్త్రి, శంకరం, సనపల రాజశేఖర్, సభ్యులు నాని, పద్మశ్రీ మణి, కనకదుర్గ, రాజీ రత్నం పాల్గొన్నారు.

2 రికార్డు అసిస్టెంట్ పోస్టులకు 18న పరీక్ష

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కరోనా విపత్తు కారణంగా నోటిఫికేషన్ నెం.1/2019కి సంబంధించి వాయిదా పడిన రెండు రికార్డు అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్షను ఈ నెల 18న నిర్వహిస్తున్నామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ గంధం సునీత తెలిపారు. గోకవరం బస్టాండ్ సమీపంలోని రాజమహేంద్రి డిగ్రీ కళాశాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్ష కోసం షార్ట్ చేసిన జాబితాలో ఉన్న అభ్యర్థులకు రిజిస్టరు పోస్టు ద్వారా హాల్ టికెట్లు పంపించామని, అయితే ఆ చిరునామాలో లేకపోవడంతో కొన్ని వెనక్కు తిరిగి వస్తున్నాయన్నారు. అలాంటి వారు రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్



మావేశంలో మాట్లాడుతున్న పీడీజే సునీత

మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ గంధం సునీత ఆదేశించారు. ఈ మేరకు వివిధ శాఖ అధికారులతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం పొందే అర్హత ఉన్న సమస్యలను గుర్తించి సదరు జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు. లోక్ అదాలత్‌లో ఇరు పక్షాల వారూ రాజీ మార్గం ద్వారా అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని సత్వరమే పొందవచ్చన్నారు. సమావేశంలో మునిసిపల్, కార్మిక, విద్యుత్, టెలీకాం, బ్యాంకింగ్, ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్‌ఫండ్స్ శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ డైరీ ఆవిష్కరణ



డీహెచ్‌పీఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) డైరీని కోర్టు ఆవరణలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు, రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీవీబీ రాజు, ప్రధాన కార్యదర్శి కవి హనుమంతరావు, న్యాయవాదులు సురేశ్, కె.సోమశేఖర్, ఎన్.లక్ష్మణరావు, సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షలను రూపుమాపడానికి సాగుతున్న ఉద్యమాలకు కరదీపికగా ఈ డైరీ ఉపయోగపడుతుందని ప్రశంసించారు. దేశంలో అన్ని వర్గాల వారూ కలిసిమెలిసి ఉంటే దేశం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. పేదల కోసం పోరాడే కమ్యూనిస్టులు, దళిత సంఘాలు.. 'లాల్ నీల్' ఏకమై పోరాడినప్పుడే దళిత హక్కులు పరిరక్షించబడతాయని అభిప్రాయపడ్డారు.

అంకితభావంతో చదవాలి : ఆర్జేడీ

- జిల్లా స్థాయి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ
- బహుమతులు సమకూర్చిన దాత శ్రీను



విద్యార్థులకు బహుమతులు అందించిన ఆర్జేడీ నాగమణి, దాత కాళ్ల శ్రీను

రంగంపేట, ఫిబ్రవరి 6: అంకితభావంతో కష్టపడి చదివి విజేతలు కావాలని జోన్-2 ఆర్‌జేడీ జి.నాగమణి ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షా ఫలితాలు-2022-23కి గాను జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 'శ్రీ ఫౌండేషన్'లో దాత కాళ్ల శ్రీను సమకూర్చిన బహుమతులను ప్రదానం చేశారు. మంగళవారం మండలంలోని జి.దొంతమూరు జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు కేవీ రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జేడీ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన పందలపాక జడ్పీ హైస్కూల్ విద్యార్థి మాడెం దినేష్ వీరగణేష్‌కుమార్‌కు మెడల్, ల్యాప్‌టాప్‌ను, ద్వితీయ స్థానంలో నిలిచిన కొవ్వూరు మండలం వాడపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని గునపరెడ్డి సత్య అనుషదుర్గకు మెడల్, కంప్యూటర్, తృతీయ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థి అచ్యుత నాగవెంకట సత్యసూర్య ప్రసాద్‌కు మెడల్‌ను, కంప్యూటర్‌ను అందజేశారు. అలాగే జి.దొంతమూరు జడ్పీ హైస్కూల్లో గత ఏడాది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ వ్యక్తిత్వ వికాస పుస్తకాలను ఆర్జేడీ నాగమణి చేతుల మీదుగా అందజేశారు. కాగా జి.దొంతమూరుకు చెందిన కాళ్ల శ్రీను 'శ్రీ' ఫౌండేషన్ స్థాపించి రెండేళ్లుగా పదో తరగతిలో రాష్ట్ర, జిల్లా, పాఠశాల స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన చుట్టుపక్కన ఉన్న ఎనిమిది పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నట్టు ఆర్జేడీ చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పేపకాయల రాంబాబు, రాజమహేంద్రవరం డీవైఈవో ఈవీవీఎస్ఎస్ఎస్‌బీఎల్ నారాయణ, ఎంఈవో పి.మధుసూదనరావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజీమాల్ వై.స్క్రీన్1	కిస్మత్, బూట్‌కట్ బాలరాజు
వై.స్క్రీన్2	గేమ్ ఆన్
దేవిశ్రీ(గాయత్రి)	హనుమాన్
అనన్య	అంబాజీపేట బ్యారేజీ బ్యాండ్
నిడదవోలు	
వీ మ్యాక్స్	అంబాజీపేట బ్యారేజీ బ్యాండ్
రాధాకృష్ణ	హనుమాన్
శ్రీగణపతి	సైంధవ్
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	గుంటూరు కారం
శ్రీరామ్ సినీ మ్యాక్స్	గుంటూరు కారం
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్	సలార్
శ్రీనివాస	సలార్